విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 31 జనవరి 2025 8 పేజీలు

ఫిబ్రవరి 1న ఇంటివద్దకే పెన్షన్లు

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు ఫిబ్రవరి 1వ తారీఖున పంపిణీపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 6.00 గంటల నుంచి లబ్ధిదారుల ఇంటి వద్దనే పెన్షన్ల పంపిణీ చేయాలని సచివాలయం సిబ్బందిని ఆదేశిస్తూ డిఎల్డిఓలను, ఎంపీడీవోలను, మున్సిపల్ కమిషనర్లను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్ ఆదేశించారు.గురువారం ఉదయం పిడి, డిఆర్డిఏ- వెలుగు, లీడ్ బ్యాంకు మేనేజరు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, డిపిఓ తదితరులతో కలెక్టర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు

2

గంటావూరు అక్రమాలు

నిగ్గు తేలాలి

- ఫోర్జరీ పట్టాలను వెలికి తీయండి
- అనర్హులను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలి
- రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే అమర్

విశాలాంధ్ర - పలమనేరు: పలమనేరులోని గంటావురు ఇందిరమ్మ కాలనీలో అక్రమాలను వెంటనే నిగ్గు తేల్చాలని పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అధికారులను ఆదేశించారు. గంటాఊరు కాలనీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ వార్తా కథనాలు ప్రచురితం కావడంపై ఆయన స్పందించారు. దీంతో గురువారం ఆయన తన కార్యాలయంలో మున్సిపల్ మరియు రెవెన్యూ అధికా రులతో సమావేశం నిర్వహించారు. అధికారుల అలసత్వంతో అక్రమార్కులు పెట్రేగిపోతున్నారని వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే చేపట్టిన విచారణతో గుర్తించిన ఖాళీ స్థలాలను అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకుందామని,

2

వేగం ప్రమాదాలకు మూలం

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలుపాటించాలి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు: అతివేగం ప్రమాదాలకు మూలమని, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా గురువారం చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్ వద్ద గల ఆర్టీఓ కార్యాలయం నుండి మోటార్ వాహనాల ర్యాలీని జిల్లా కలెక్టర్ డిటిసి నిరంజన్ రెడ్డితో కలసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ దర్గా సర్కిల్, ఎంఎస్ఆర్ సర్కిల్ మీదు గా గాంధీ సర్కిల్ కు చేరుకొని తిరిగి వి వి కెన్ కళాశాల వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ

2

సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు

- ఫిబ్రవరి 5లోపు నిధులకు సంబంధించిన అంచనాలు పంపండి
- నాణ్యత లోపాలకు చర్యలు తప్పవు
- కలెక్టర్ డాక్టర్.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్ : వసతి గృహాల్లో పిల్లలను బాధ్యతగా తమ సొంత పిల్లలను చూసుకునే విధంగా చూసుకోవాలని, అలాగే వసతి గృహాల మరమ్మతులకు సంబంధించిన అంచనాల ప్రతిపాదనలు వారం లోపు పంపాలని, శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను సిఎస్ఆర్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్, ఎంపీ లాడ్స్ తదితర వాటిని వినియోగిస్తున్నామని, అవసరమైన మరమ్మత్తులు మాత్రమే చేపట్టాలని, నాణ్యతలో రాజీ లేదని,బాధ్యతగా చేపట్టాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం తిరుపతి కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం నందు సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు సంబంధించి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ అధికారులతో, అలాగే మహాత్మా జ్యోతీ రావు పూలే, డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల సమన్వయ కర్తలతో, ఇంజినీరింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో కనీస అవసరమైన మరమ్మత్తులను త్వరితగతిన సంబంధిత శాఖ అధిపతులు గుర్తించి వాటికి అవసరమైన నిధులకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేయాలనీ అందులో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల, గురుకుల పాఠశాలలకు నిధులు మంజూరు చేసిన వాటిని వినియోగిస్తూ ఇంకనూ అవసరమైన నిధులకు సంబంధించిన ప్రతిపాదనలను వారంలోపు సిద్ధం చేసి పంపాలని ఆదేశించారు. శాఖాపరమైన నిధులకు అదనంగా అవసరమైన నిధులను పలు మార్గాల ద్వారా సిఎస్ఆర్, ఎంపీ లాడ్స్, డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ (డిఎంఎఫ్) సమీకరించి మరమ్మత్తులు చేపడుతున్నామని, మన జిల్లాలో 55 సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహాల మరమ్మత్తులకు, 7 మహాత్మా జ్యోతీ రావు పూలే గురుకుల

2

మహాకుంభమేళాలో

టీటీడీ ఉద్యోగి అదృశ్యం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : ప్రయాగ్ రాజ్‌లో టీటీడీ శ్రీవారి నమూనా ఆలయంలో డిప్యూటేషన్ విధులు నిర్వహించేందుకు వెళ్లిన దీపాలి సుబ్రహ్మణ్యం బుధవారం సాయంత్రం షాపింగ్ కోసం వెళ్లి కనబడకుండాపోయాడు. దారాగంజ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. టిటిడి ఉద్యోగి మిస్సింగ్ పై కుటుంబసభ్యులు, టీటీడీ సిబ్బందిలో ఆందోళన నెలకొంది.

1న ఇంటివద్దకే పెన్షన్లు

(మొదటి పేజీ తరువాయి) సూచిస్తూ ఫిబ్రవరి 1వ తారీఖు శనివారం పంపిణీ చేయవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ మొత్తాన్ని 31 శుక్రవారం సంబంధిత అధికారులు డ్రా చేసి సేఫ్ కస్టడీ లో ఉంచుకొని, ఫిబ్రవరి, 1వ తారీఖున ఉదయం 6 గంటల నుంచి పెన్షన్లు పంపిణీ కార్యక్రమం చేపట్టాలని సూచించారు. ఫిబ్రవరి 1వ తేదీన ఎన్టీఆర్ భరోసా ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని లబ్ధిదారులకు 3 తేదీన వారి ఇంటి వద్దనే పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఫిబ్రవరి నెలకు సంబంధించిన 2,63 ,191 మంది ఫించన్ దారులకు సుమారు 112.19 కోట్ల రూపాయలు పంపిణీ చేయనున్నామని, శనివారం అదే రోజు 100 శాతం ఫించన్లు పంపిణీ చేయాలని, దానికి అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిబ్రవరి 1వ తేదీన పెన్షన్ ఇస్తున్న విషయం ప్రతి ఫించన్ దారునికి వ్యక్తిగతంగా తెలియచేయాలని, అలాగే ఫించన్ పంపిణీకి నిర్దేశించిన సిబ్బంది ఉదయం వారి గ్రామానికి 5.30 కి చేరుకుని తప్పకుండా ఆరోజు ఉదయం 6 గంటలకు పెన్షన్ల పంపిణీ ప్రారంభించాలన్నారు. ఎక్కడ కూడా ఏ ఒక్క పొరపాటు జరగకుండా ఫించన్లు పంపిణీ జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి పెన్షన్ పంపిణి చేయు అధికారి పెన్షన్ దారులతో గౌరవ ప్రదంగా వ్యవహరించాలని, అవినీతికి పాల్పడరాదని, ఇంటి వద్దనే ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయవలెనని తెలియజేశారు. ఎవరైనా దీనిని అతిక్రమించినచో క్రమ శిక్షణా చర్యలు తీసుకోబడునని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. అలాగే గత నెలలలో ఏదేని కారణంతో ఫించన్ తీసుకోని వారికి ఈ నెల పించన్ మొత్తంతో కలిపి పంపిణీ చేయాలన్నారు. కావున ఈ సమాచారం అందరికి తెలియచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారులను, మునిసిపల్ కమిషనర్లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఫించన్ దారులకు అందరికీ ఐవిఆర్ఎస్ విధానం పై వ్యక్తిగతంగా తెలియచేయాలన్నారు.

వేగం ప్రమాదాలకు మూలం

(మొదటి పేజీ తరువాయి) జనవరి 15 నుండి ఫిబ్రవరి 16 వరకు ఒక నెల రోజుల పాటు నిర్వహిస్తున్న సడక్ సురక్షా అభియాన్ కింద రోడ్డు భద్రతలో తీసుకోవలసిన జాగ్రత్త ల పై పలు అవగాహనా కార్యక్రమాలను చేపట్టాడుతున్నామన్నారు. అవగాహన కల్పించడంలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని, హెల్మెట్ ధరించి ద్వి చక్ర వాహనాలను నడపాలని, మత్తు పానీయాలు సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా వాహనాలను నడవడం చేయకూడదని చిత్తూరు జిల్లా వాసులు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాల కాలంలో సంభవించిన రోడ్డు ప్రమాదాల మరణాలలో ద్విచక్ర వాహనదారులు అధిక సంఖ్యలో మరించినట్లు గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. యువత మత్తు పానీయాలు సేవించడం, అతివేగంగా వాహనాలను నడపడం ద్వారా కూడా మరణాలు అధిక సంఖ్యలో నమోదవుతున్నాయన్నారు. రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా జాతీయ రహదారుల పై బ్లాక్ స్పాట్ లను గుర్తించి జాగ్రత చర్యలు చేపడుతున్నామని, గుంతలను పూడ్చడం, పెండింగ్ ఉన్న రోడ్డు పనులను పూర్తి చేస్తున్నామన్నారు. ప్రజలు కుటుంబాల గురించి ఆలోచించాలని, ద్విచక్ర వాహనాదారులు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఓ సునీల్ కుమార్, ఎంవిఐ లు, తదితరులు పాల్గొన్నారు.

నిగ్గు తేలాలి

(మొదటి పేజీ తరువాయి) అంతవరకు అక్రమాలు జరగకుండా ఆపాలని సూచించారు. అక్రమాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దన్నారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే అక్రమార్కులు ఇష్టానుసారం కబ్జాలకు పాల్పడుతున్నారని కాబట్టి ఫోర్జరీ పట్టాల బాగోతాన్ని సైతం బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాల న్నారు. మున్సిపల్, రెవిన్యూ మరియు హౌసింగ్ అధికారులు సమన్వయంతో అక్రమాల నిగ్గు తేల్చి అనర్హుల ను గుర్తించాలన్నారు. ఇప్పటికే ఇతర ప్రాంతాల వారితో గంటాఊరు కాలనీ అసాంఘిక శక్తులకు అడ్డాగా మారిందని అసహనం వ్యక్తం చేశారు. కాబట్టి అధికారులు రెండు, మూడు రోజులు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి పారదర్శకంగా విచారణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్ ఇన్బనాధన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిలతో పాటు సిబ్బంది ఉన్నారు.

క్షణికావేశంతో తమ్ముడు దాడి... అన్న మృతి



విశాలాంధ్ర-కోట: కోటమండలం జరుగుమల్లి గ్రామంలో అన్నా తమ్ముళ్ల మధ్య చిన్నపాటి వివాదం తలెత్తడంతో క్షణికావేశంలో తమ్ముడు మస్తానయ్య అన్న కోటయ్యపై(46)కర్రతో దాడి చేయడంతో అన్న మృతి చెందిన సంఘ టన బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు మస్తానయ్య భార్య గుడ్డలు ఉతుకుతుండగా ఆమురుగనీరు అన్న కోటయ్య ఇంటి వైపుకు వెళుతుండడంతో వారిద్దరిమధ్య చిన్న వివాదం చోటు చేసుకుంది దీంతో క్షణికావేశంతో తమ్ముడు తన తండ్రి వెంకయ్య చేతిలో ఉన్న కర్ర తీసుకుని అన్న తలపై దాడి చేసాడు దీంతో తీవ్ర రక్తస్రావం కావడంతో బంధువులు ఉటాహుటిన స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గృహాలకు మరమ్మతులు

(మొదటి పేజీ తరువాయి) పాఠశాలల్లో, 10 డా.బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో, గిరిజన సంక్షేమం శాఖ పరిధిలోని 23 వసతి గృహాల్లోని, అలాగే బీసీ సంక్షేమ వసతి గృహాల్లో అవసరమైన మరమ్మత్తులు మరుగు దొడ్ల రిపేరీ, రన్నింగ్ వాటర్ ఉండేలా ఏర్పాటు, ప్రతి కొళాయికి ట్యాప్ ఉండేలా, ట్యూబ్ లైట్లు ఏర్పాటు, ఎలక్ట్రికల్ వైరింగ్, ఎల్ఈడి బల్బుల ఏర్పాటు, కిటికీలకు దోమల మెష్, అన్ని గదులకు తలుపులు, గదులలో లీకేజ్ లేకుండా మరమ్మత్తులు, ఫ్లోరింగ్ మరమ్మత్తులు, ఆర్వో త్రాగు నీటి ప్లాంట్ వంటి ఏర్పాటుకు అంచనాలు తయారు చేసి ప్రతిపాదనలు వారం లోపు ఫిబ్రవరి 5 తేది నాటికి పంపాలని సూచించారు. మరమ్మత్తు పనులని నాణ్యతగా ఎలాంటి లోపాలు లేకుండా చేపట్టాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ నాసిరకం పనులను ఒప్పుకునేది లేదని తప్పకుండా సంబంధిత అధికారులు, ఎగ్జిక్యూటింగ్ ఏజెన్సీ పై చర్యలు ఉంటాయని కలెక్టర్ హెచ్చరించారు. వసతి గృహాలలో పిల్లలను తమ సొంత పిల్లలుగా భావించి పిల్లల వసతి గృహాల, గురుకుల పాఠశాలలమరమ్మత్తులకు నిధులను వినియోగించాలని ఆదేశించారు. సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ మరమ్మతుల కొరకు ఏపి ఇడబ్ల్యూఐడిసి ఇంజినీరింగ్ అధికారులు నిధులను సకాలంలో సద్వినియోగం చేసి పనులు నాణ్యతగా చేపట్టాలని సూచించారు. వసతి గృహాల మరమ్మత్తు పనులను కొంత ఆలస్యమైనా సరే, కానీ తప్పకుండా నాణ్యతగా పనులు ఉండాలని ఏదైనా పొరపాట్లు చేస్తే తీవ్రమైన చర్యలు ఉంటాయని అధికారులను హెచ్చరించారు. సంక్షేమ శాఖ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. సదరు మరమ్మత్తు పనులను పురోగతిని, నాణ్యతను ఉన్నతాధికారులు తనిఖీ చేస్తారని ఏదైనా లోపాలు గుర్తిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి చెన్నయ్య, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏపీ ఈడబ్ల్యూఐడీసీ బాల సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి చంద్రశేఖర్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సూర్యనారాయణ, మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల జిల్లా సమన్వయకర్త రేష్మ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయకర్త గీత, సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దిరెడ్డి మంత్రిగా ఉన్న శాఖల్లో

వేల కోట్ల అవినీతి జరిగింది

- మంగళంపేట భూముల వ్యవహారంపై ఎమ్మెల్యే అమర్



విశాలాంధ్ర - పలమనేరు: పుంగనూరు నియోజకవర్గంలోని పులిచెర్ల మండలం మంగళంపేట అడవుల్లో గత ఐదేళ్ల వైసిపి పాలనలో అధికారాన్ని అడ్డుపెట్టు కొని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకున్నారన్న ఆరోపణలపై పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. పట్టణంలోని తన కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ....జగన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పెద్దిరెడ్డి మరియు వారి కుటుంబీకులు చేసిన అక్రమాలపై ప్రభుత్వం పూర్తి స్థాయి విచారణ జరపాలన్నారు. ప్రధానంగా పెద్దిరెడ్డి మంత్రిగా పనిచేసిన అటవీ,విద్యుత్ మరియు భూగర్భ గనుల శాఖలలో వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. మంగళం పేట అటవీ ప్రాంతంలోని భూములే గాక అవినీతి ఆరోపణలు ఉన్న అన్ని ప్రాంతాల్లోనూ ఆయన పని చేసిన అన్ని శాఖలపై ప్రభుత్వం విచారణ జరపాల న్నారు..మదనపల్లి ఘటనపై ప్రభుత్వం పెద్దిరెడ్డి పాత్ర ఉందా లేదా అని నిగ్గు తెల్చాల్సిన అవసరం ఉందని అదేవిధంగా తనకు సంబంధం లేదని నిరూపించు కోవాల్సిన బాధ్యత పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి ఉందన్నారు. .రాయల సీమ ప్రాంతం నుంచి ఎంతో మంది భూస్వా ములు రాజకీయలాల్లో రాణించారని అయితే తమకు ఉన్న భూము లను పేదలకు పంచారె గానీ ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొలేదని , ఓ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన పెద్దిరెడ్డి పై వస్తున్న వేల ఎకరాల అవినీతి ఆరోపణలపై విచారణ జరగాల్సిందేనన్నరు తనపై వస్తున్న అవినీతి ఆరోపణలపై పెద్దిరెడ్డి తన నిజాయితీని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు .

శ్రీ శక్తి పీఠంలో ఘనంగా
శ్రీ రాజశ్యామలా నవరాత్రులు ప్రారంభం

విశాలాంధ్ర - రామచంద్రాపురం :రాయల చెరువులో వెలసిన శ్రీ శక్తి పీఠంలో గురువారం శ్రీ రాజశ్యామలా దేవి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజున శ్రీ రాజశ్యామలా దేవికి కుర్తాళం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాధీశ్వరి మాతజీ శ్రీ శ్రీ శ్రీ రమ్యానందభారతీ స్వామి ఆధ్వర్యంలో వివిధ రకాల సుగంధ ద్రవ్యాలతో దేవికి ఘనంగా అభిషేకం నిర్వహించారు. తదుపరి శ్రీ రాజశ్యామలా దేవికి నాగవల్లీ దళముల (తమలపాకుల) విశిష్టాలం కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా 77వ మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - తిరుపతి: స్థానిక గాంధీ రోడ్డు లోని కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన 77వ మహాత్మా గాంధీ వర్ధంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు, బిజెపి రాష్ట్ర నాయకులు అజయ్ కుమార్, బిజెపి నేషనల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ శ్రీహరి రావులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వెయ్యి మంది పేద ప్రజలకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పిసి రాయులు మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ చేసామని, గత 20 సంవత్సరముల ట్రస్టు ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

బల్లవోలు పెద్దాయన సంస్మరణ సభ

విశాలాంధ్ర-చిల్లకూరు: సీనియర్ నాయకుడు బల్లవోలు పెద్దాయన కీర్తి శేషులు దువ్వూరు క్రిష్ణారెడ్డి సంస్మరణ సభ గురువారం తెలుగుదేశం మండలపార్టీ అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన బల్లవోలు గ్రామంలో నిర్వహించారు. ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి సభలో మాట్లాడారు. చేవూరు విజయమోహనరెడ్డి, నోసిన భాస్కర్ గౌడ్, బూతు సుబ్రమణ్యం తదితరులు పెద్దాయన తో తమ అనుభంధం గుర్తు చేసుకున్నారు. బల్లవోలు గ్రామ అభివృద్ధి లో కిష్టారెడ్డి చేసిన పనులు చిరస్మరణీయంగా ఉండిపోతాయని , ఆయనను మరువలేరని ప్రకటించారు. ప్రతి ఒక్కరితో మంచి సంభంధాలను చివరివరకూ కొనసాగించిన అందరివాడు బల్లవోలు పెద్దాయన దువ్వూరు క్రిష్ణారెడ్డి అని ప్రశంసించారు. రాజకీయ వారసుడు దువ్వూరు వినయ్ కుమార్ రెడ్డి కి అన్ని విధాలుగా సహకారం మరియు సంపూర్ణ మద్దతు ఇస్తూ అండగా ఉంటామన్నారు. మండల నాయకులందరూ పాల్గొన్నారు.

కోవిడ్ 19- అమరవీరుల త్యాగం వెలకట్టలేనిది

- ఇఎస్ఐ ఆసుపత్రి, తిరుపతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సంయుక్తంగా తిరుపతిలో క్యాండిల్ ర్యాలీ

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచాన్ని గడగడ లాడించిన కోవిడ్ 19 విపత్కర సమయంలో సేవలు అందించి తమ ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయక వైద్య సేవలు అందించి, చివరికి ప్రాణాలు పొగట్టుకున్న ఎంతో మంది డాక్టర్లు, నర్సింగ్, ఇతర వైద్య సిబ్బంది చేసిన త్యాగం వెలకట్టలేనిదని, వారి సేవలు అమూల్యమైనవని పలువురు డాక్టర్లు కొనియాడారు. మహాత్మా గాంధీ వర్ధంతి, కోవిడ్-19 అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం సాయంత్రం తిరుపతి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శాఖ, కార్మిక రాజ్య బీమా (ఈఎస్ఐ) ఆసుపత్రిలు సంయుక్తంగా కోవిడ్ అమరవీరుల త్యాగాలను, వారు అందించిన సేవలను గుర్తు చేసుకొంటూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కోవిడ్ సేవలు అందిస్తూ అశువులు బాసిన డాక్టర్స్, ఇతరుల సేవలు ఎంతో అమూల్యమైన వని పేర్కొంటూ ఈ.ఎస్. ఐ ఆసుపత్రి నుండి ఎం.ఆర్.పల్లి పోలీస్ స్టేషన్ వరకు డాక్టర్స్, సిబ్బంది, ఇతర ప్రముఖులు ర్యాలీ నిర్వహించి వారికి నివాళి అర్పించారు. ఈ ర్యాలీలో తిరుపతి ఐఎంఎ శాఖ అధ్యక్షులు డాక్టర్. ఆర్.ఆర్.రెడ్డి (సి.ఎస్.ఆర్.ఎం.ఓ, మెటర్నిటీ ఆసుపత్రి), ప్రధాన కార్యదర్శి డాక్టర్. ఎం.శ్యాంబాబు (మెడికల్ సూపరింటెండెంట్, ఇఎస్ఐ ఆసుపత్రి), కోశాధికారి డాక్టర్. పి.రెడ్డెప్ప (జిల్లా లెప్రసీ శాఖ అధికారి), ఐఎంఎ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్. డి.శ్రీహరి రావు, ఐఎంఎ నాయకులు డాక్టర్ సునీత, డాక్టర్ మధు సుధన్, డాక్టర్. శ్రీకర్, తిరుపతి ఇఎస్ఐ ఆసుపత్రి ఆర్.ఎం.ఓ. డాక్టర్. ఎవిఎస్ ప్రసాద్, స్పెషలిస్ట్ డాక్టర్. కె.శ్రీధర్, ఇతర డాక్టర్స్, నర్సింగ్, పారా మెడికల్, హౌస్ కీపింగ్, సెక్యూరిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోవిడ్ సమయంలో మృతి చెందిన ప్రముఖ డాక్టర్. కె.మనోహర్ జ్ఞాపకార్థం..అతని కుమారుడు డాక్టర్. కృష్ణకు శాలువాతో సన్మానం చేశారు.

పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ పోరాటం

– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి. హెచ్ ప్రభాకర్

విశాలాంధ్ర–గూడూరు: పేదలకు ఇళ్ల స్థలాలు దక్కే వరకు సీపీఐ పోరాటం సాగిస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ పేర్కొన్నారు.గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో గూడూరు నియోజక వర్గ సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం సీపీఐ సీనియర్ నాయకులు కన్నా సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు పట్టణంలో రెండు సెంట్లు, గ్రామాల్లో మూడు సెంట్లు స్థలం ఇవ్వాలన్నారు. ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనీ పిలుపునిచ్చారు. ఎన్.డి. ఏ కూటమి ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వచ్చే నెల 9 వ తేది వరకు లబ్ధి దారుల ద్వారా దరఖాస్తుల స్వీకరించి, ఫిబ్రవరి 10వ తేదీన లబ్ధిదారుల ఆధ్వర్యంలో పట్టణంలో వార్డు సచివాలయాలు, గ్రామాల్లో గ్రామ సచివాలయాల్లో అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అర్హులైన వారు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం సీపీఐ నియోజక వర్గ కార్యదర్శిజి. శశి కుమార్, పట్టణ కార్యదర్శి ఎస్.కె కాలేషా మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు సాధించే వరకు సీపీఐ పార్టీ పోరాడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, ఏఐటియుసినియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణ, బి.కె.ఎం.యు నియోజక వర్గ కార్యదర్శి శ్రీనివాస మూర్తి, సీపీఐ నాయకులు సీతా భాస్కర్ రావు, వెంకటయ్య , తులసీ, శేషయ్య, చెంగమ్మ, సిద్దమ్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలి

– సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి: ఏఐటియుసి

విశాలాంధ్ర–తిరుపతి: టాక్సీ కార్మికుజిల్లా మహాసభ తిరుపతి బైరాగి పట్టెడలో గల గంధమనేని శివయ్య భవన్‌లో సురేష్ అధ్యక్షతన జరిగి నది. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాధాకృష్ణ, జిల్లా అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డిలు హాజరై ప్రసంగిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ పెద్దపెద్ద చదువులు చదువుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండా సొంత కాళ్లపై నిలబడదామని ప్రైవేట్ ఫైనాన్స్ వారి నుండి లోను లో ఇఎంఐలలో వాహనాలు కొనుగోలు చేసుకుని ట్యాక్సీలు నలుపు కుంటూ జీవనం కొనసాగిస్తున్న వేలాదిమందిటాక్సీ కార్మికులకు ప్రభుత్వం అండగా ఉండాలని సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సంక్షేమ బోర్డు లో 50 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరికి పదివేల రూపాయల పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని ఆర్టిఓ ద్వారా గుర్తింపు కార్డు ఇవ్వాలని గుర్తింపు కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి టోల్ గేట్ లవద్ద అలాగే పార్కింగ్ ఫీజులు రద్దు చేయాలని ఇన్సూరెన్స్ ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని టాక్సీ స్టాండ్లకు స్థలాలు కేటాయించి కార్మికులను ఆదుకోవాలని మహాసభలో పలు తీర్మానాలు కూడా చేయడం జరిగింది. మహాసభల అనంతరం జిల్లా నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో టాక్సీ వర్కర్స్ యూనియన్ తిరుపత జిల్లా సమితి 29 మందితో సమితి ఏర్పాటు ఆఫీస్ బేరర్స్‌గా 13 మంది. సమితి సభ్యులుగా 16 మంది గౌరవ అధ్యక్షులుగా కే.రాధాకృష్ణ అధ్యక్షులుగా కే.సురేష్, ప్రధాన కార్యదర్శిగా రైల్వే బాల, కోశాధికారిగా ఈశ్వరరావు, ఉపాధ్యక్షులుగా ఆర్‌వి రమేష్, మలి ్లకార్జున రెడ్డి, దినేష్, భాష, రమణ, సహాయ కార్యదర్శులుగా ఎల్.కె. నాయుడు, మణి, చంద్రన్, చౌదరి, 16 మంది ట్యాక్సీ యూనియన్ జిల్లా సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

తొండవాడ, ఎన్టీఆర్‌నగర్‌లో నూతన సబ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర–చంద్రగిరి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా "మా ప్రభుత్వం మంచి ప్రభుత్వం" అనే నినాదంతో అభివృద్ధి వైపు అడుగులు వేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి మండలం, తొండవాడ గ్రామ పంచాయతీ ఎన్టీఆర్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ పి.యం.ఎ.వై యన్.టి.ఆర్. నగర్ లోని ఆంధ్రప్రదేశ్ దక్షిణప్రాంత విద్యుత్ సంస్థ 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రము చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా ప్రారంభించారు. ముందుగా తొండవాడకు చేరుకున్న ఎమ్మెల్యేకు కూటమి నాయకులు, అధికా రులు, స్థానికులు శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛం చేతికి అంది ంచి సాదరంగా ఆహ్వానించారు. సబ్ స్టేషన్ ఆవరణంలో విద్యుత్ అధికారులతో కలిసి ఎమ్మెల్యే చెట్లు నాటారు. కూటమి నాయకులతో కలిసి పండితులు ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ స్టేషన్ ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఎన్నికలలో గెలిచి అత్యధిక మెజారిటీతో గెలిచి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి అయింది. అయినప్పటికీ ఎక్కడ కూడా కక్షపూరి తమైన రాజకీ యాలకు తావు లేకుండా అందరిని కలుపుకుంటూ నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. ఎక్కడైనా నా కార్యకర్తల వల్ల కానీ నావల్ల కానీ ఏదైనా తెలిసి తెలియ కుండా పొర పాటు జరిగి ఉంటే ఆ సమాచారాన్ని నాకు తెలియపరిస్తే సరిదిద్దు కునే ప్రయత్నం చేస్తానని అన్నారు. నాకంటూ ప్రత్యేకంగా ఎటువంటి వ్యాపారాలు, ఎటువంటి లాభాపేక్ష లేకుండా అన్ని మండలాలలో ఏదో ఒక ప్రభుత్వ పథకాలతో పాటు ఏదో ఒక కార్యక్రమంతో ప్రజలకు చేరువయ్యేం దుకు వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నానని గతంలో ఎన్నడు లేని విధంగా ప్రజలతో మమేకమై పార్టీలతో సంబంధం లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్నానని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పరచి మా పెద్దాయన చంద్రబాబు, చినబాబు లోకేష్ కి కానుకగా ఇస్తానన్నారు. నా ఈ సంకల్పానికి తోడుగా నియోజ కవర్గ అభివృద్ధికి చేయూత అంది ంచి పార్టీలకు అతీతంగా పనిచేసేందుకు కలసి రావాలని ఎమ్మెల్యే కోరారు. నూతన సబ్ స్టేషన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు గౌస్ బాషా, మొక్కల కుమార్ రాజా రెడ్డి, వీరంగారి రమేష్ రెడ్డి, రాజులు గారి వినోద్ రెడ్డి, సకక్కూరి ధనం జయ రెడ్డి, తోట వెంకట్ రాయులు, తపసి మురళి రెడ్డి, మఠంపల్లి హరి, ఏజి పల్లి బాల, మోహన్ రెడ్డి, షేక్ మన్సూర్, విద్యుత్ అధికారులు వాసు రెడ్డి, శేషాద్రి రెడ్డి, నాగరాజ, మండల అధికారులు ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు స్థానికులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ మృతి

– ఘన నివాళులర్పించిన గౌనివారి

విశాలాంధ్ర – రామకుప్పం: మండల పరిధిలోని వీర్ణమల పంచాయతీ కి చెందిన మాజీ సర్పంచ్ మాజీ రెస్కో డైరెక్టర్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్దప్ప నాయుడు కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మున స్వామి తదితరులు అక్కడికి చేరుకుని మృతదేహానికి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ సర్పంచు గా ఉన్న సమయంలో పంచాయతీ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని ఆయన హయాంలోనే పంచాయతీ ప్రజలకు అవసరమైన మౌళిక వసతులను కల్పించేందుకు కృషి చేశారని కొనియా డారు ఆయన మరణం పార్టీకి మరియు స్థానిక ప్రజలకు తీరని లోటని ఆ గవం తుడు ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరారు అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి ప్రకటించారు కార్యక్రమంలో ఆంజనేయ రెడ్డి, సీతాపతి, చిన్నికృష్ణ , చలపతి, గంట్లప్ప గౌడు, మహ్మద్ రఫీ, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

హుండీల ద్వారా పార్టీ సభ్యత్వం అందచేత

విశాలాంధ్ర–గూడూరు: గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో హుండిల ద్వారా పార్టీ సభ్యత్వాన్ని పార్టీ శాఖ సభ్యులు అందచేశారు. మెట్టు కి చెందిన సుబ్రమణ్యం వేయి రూపాయలు, రెట్ట పల్లి శాఖకి చెందిన జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ 2090 రూపాయలు, సీపీఐ పట్టణ కార్యదర్శి శశి కుమార్ -600 రూపా యలను అందచేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ మాట్లాడుతూ పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం లోని అన్ని శాఖలు పార్టీ సభ్యత్వాలు హుండీల ద్వారా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష , కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య,, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

అతి వేగం...ప్రాణాలకు ముప్పు

– గూడూరు ఆర్టీవో కిషోర్

విశాలాంధ్ర–గూడూరు: అతివేగం ప్రాణాలకు ముప్పు అని వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని గూడూరు రవాణా శాఖ అధికారి కిషోర్ కోరారు. జాతీయ రహదారి భద్రత మాసో ఉత్సవాల్లో భాగంగా విద్యార్థినిలతో హెల్మె ట్లు ధరించి రవాణా శాఖ అధికారులు అవగాహన ర్యాలీ నిర్వహించారు . ఈ ర్యాలీని ఆర్టీవో కిషోర్, డీఎస్పీ గీత జెండా ఊపి ప్రారంభించారు. పట్టణంలో ర్యాలీ కొన సాగింది. ఈ సందర్భంగా ఆర్టీవో కిషోర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని జాగ్రత్తలు పాటించడం వల్ల ప్రమా దాలు నివారించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరిం చాలని ,సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. అనంతరం డీఎస్పీ గీతా మాట్లాడుతూ మహిళలు కూడా ఎక్కువ సంఖ్యలో ద్విచక్ర వాహనాలు నడుపు తున్నారని అధిక వేగం వద్దని జాగ్రత్తలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ఈ కార్య క్రమంలోఎంవి. ఐలుజాకీర్, సునీల్, ప్రభాకర్ ,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తాం

బ్రహ్మోత్సవంలో ప్రత్యేక వైద్యశిబిరాలు
ఎమ్మెల్యే బొజ్జల విన్నపానికి అపోలో అంగీకారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మేము వస్తున్నాం.. శివయ్య భక్తులకు వైద్య సేవలు అందిస్తాం.. మీ విన్నపాన్ని ఆ పరమేశ్వరుని అజ్ఞగా భావిస్తు న్నాం.. ప్రత్యేక బృందంతో తరలివస్తాం.. బ్రహ్మోత్సవంలో భక్తజనుల సేవలో తరిస్తామంటూ చెన్నయ్ అపోలో ఆసుపత్రి వైద్యులు స్పష్టం చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విన్నవం మేరకు ఆ నిర్ణయం తీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరుని మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 21వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు జరగనున్నాయి. ఎమ్మెల్యేగా బొజ్జల ఎన్నికైన తొలిసారిగా వస్తున్న ఈ బ్రహ్మోత్సవాలను సుధీర్ రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. కనీవినీ ఎరుగనిరీతిలో ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని నిర్ణయించి ఆ మేరకు గత నెల రోజుల ముందు నుంచి కసరత్తు చేస్తూ వస్తున్నారు. పలు దఫాలు దేవస్థానం అధికారులతో సమావేశాలు నిర్వహించారు. చేయాల్సిన ఏర్పాట్లు అనుసరించాల్సిన విధి విధానాలపై చర్చించారు. ఆ మేరకు ఇప్పటికే సుందరీకరణ పనులు సాగుతున్నాయి. తిరుపతి మార్గంలో బైపాస్ అర్చి నుంచి డివైడర్ల పనులు చేస్తున్నారు. సన్నిధివీధిని ఆధునీకరిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు పలు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను తీసుకొచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. కొత్త దనం ఆలోచనతో లేజర్ కిరణాల వెలుగుల ఏర్పాటుకు ప్రతిపాదించి నమూనా ప్రదర్శన నిర్వహించారు. ఇలా ఈ బ్రహ్మోత్సవానికి సకల ఏర్పాట్లు సాగుతు న్నాయి. ఈ నేపథ్యంలో లక్షలాదిగా తరలివచ్చే భక్తజనుల వసతులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన సదుపాయాల కల్పన సాగుతోంది. అందులో భాగంగా భక్తులకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ప్రముఖ వైద్యశాలగా పేరొందిన చెన్నయ్ అపోలో వైద్యులను తీసుకురావాలనే ప్రయత్నం చేశారు. ఆ మేరకు చెన్నయ్ అపోలో మెయిన్ బ్రాంచ్ సీఈవో నవీన్, సీనియర్ వైద్యులు, వైద్యనిపుణులతో సమావేశమయ్యారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు వైద్యసేవలు అందించడానికి శిబిరాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఇందుకు వారు సాకా లంగా స్పందించి తమ అంగీకారాన్ని తెలిపారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక వైద్యబృందాలను తీసుకుని శ్రీకాళహస్తికి వస్తామని చెప్పారు. అత్యవసర వైద్యానికి వైద్యనిపుణులను అందుబాటులో ఉంచుతామన్నారు. ఉచిత మందులతోపాటు అవసరాన్ని బట్టి ఉపయోగించుకోవడానికి అత్యాధునిక వైద్యపరికరాలను కూడా అందుబాటులో ఉంచుతామని హామీ ఇచ్చారు. ప్రజారోగ్యం పట్ల అపోలో యాజమాన్యం స్పందించిన తీరుపట్ల ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే అపోలో సీఈవో నవీన్, వైద్యులు మోహన్, రవిరెడ్డిలతోపాటు ఈ చర్చలకు అవకాశం కల్పించిన సంగీతకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉంటే.. అపోలో ఆసుపత్రి యాజమాన్యం శివభక్తులు కావడం విశేషం. ఇది వరకు శ్రీకాళహస్తీశ్వరునితోపాటు దేవేరి జ్ఞానప్రసూనాంబ అమ్మవారి పురవిహారానికి వెండి నంది, సింహ వాహనాలను బహూకరించారు. ఇప్పుడు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు శివభక్తులకు వైద్యసేవలు అందించడానికి బ్రహ్మోత్సవాలకు రానున్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తులు ఆహ్వానం

- ఎంపీడీవో త్రివిక్రమరావు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలోని 28 పంచాయతీలలో బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడానికి, ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఎంపీడీవో త్రివిక్రమరావు తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గురువారం పంచాయతీ కార్యదర్శులు సమీక్ష సమావేశం ఈ సందర్భంగా కార్యదర్శులు తో మాట్లాడుతూ పంచాయతీలలో ఉన్న సమస్యలపై సమీక్షించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, పారిశుద్ధ్యం, పెన్షన్, రేషన్ కార్డ్ ల పై సమీక్షించారు. బీసీ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం స్వయం ఉపాధి కల్పన రుణాలను సబ్సిడీ కింద మంజూరు చేస్తున్నది బీసీ కులాల్లో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బీసీ వర్గాలకు ఆర్థిక పురోభివృద్ధిని అందించడానికి ఈ రుణాలు ఇస్తారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేయడానికి సంబంధించిన వివరాలు: బీసీ వర్గాలకు స్వయం ఉపాధి రుణాలు మంజూరు చేస్తారు.బీసీ, బీసీ ఎ, బీసీ బి, బీసీ డి, బీసీ ఇ, ఈ బీసీ, బీ సీ కాపు, బీసీ కమ్మ, బిసి రెడ్డి , బిసి బ్రాహ్మణ, వైశ్య,వర్గాలకు రాయితీపై రుణాలు అందించడానికి బడ్జెట్ కేటాయిస్తారు.జీవనోపాధి కల్పనకు రుణ పథకం అమలు చేస్తారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రుణాలు పొందడానికి జనవరి 30 వ తేదీ నుండి ఫిబ్రవరి 7 వ తేది లోపు సచివాలయంలో అన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలి, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ నందు 18 యూనిట్లు, ఎస్బిఐ బ్యాంక్ నందు 11 యూనిట్లు బీసీ కమ్మ కులానికి చెందినవారు 21 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల వరకు అర్హులు, మిగిలిన వర్గానికి చెందినటువంటి వారు 21 నుండి 60 సంవత్సరాల వరకు అర్హులని వివరించారు.ఈ అవకాశాన్ని బీసీ కులాల వారు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

మహాత్ముని సేవలు మరువలేనివి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్య దర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యానా యు డు అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురు వారం మహా త్మాగాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన సేవలు ఈ సందర్భంగా బత్తెయ్యనాయుడు గుర్తు చేసుకున్నారు. ఆయన బాటలో నడవాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఇర్ల గోపి, వెంకటమని, శెట్టిపల్లె శివ, ఎస్ నాగూరయ్య, రమణయ్య, గంగరాజు, ఆకాశం, జ్యోతి, వెంకటేష్, వీరాస్వామి, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

విశాలాంధ్ర - పాకాల : జాతిపిత మహాత్మా గాంధీకి పట్టణంలోని వ్యాపారస్తులు ఘన నివాళి అర్పించారు.గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఉంచి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్రం సాధించి స్వేచ్ఛ వాయువులను అందించిన మహనీయుడు మహాత్మ కరంచంద్ గాంధీ అని ఆయన కృషివలన సాధించిన స్వాతంత్రంతో దేశ ప్రజలు స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తూ ఎంతో ఉన్నతనమైన జీవన విధానాన్ని కొనసాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విసిసి మాజీ కార్యదర్శి కలికిరి నారాయణస్వామి, ముని ప్రభాకర్ , రాజేష్. ఎల్ వి బాబు. దీన దయాల్ తదితరులు పాల్గొన్నారు

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వియం చేసుకోవాలి

- ఎమ్మెస్ ఎంఈఏడి మూర్తి

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియం చేసుకోవాలని ఎంఎస్ ఎం ఈ అడిషనల్ డైరెక్టర్ మూర్తి తెలిపారు. గురువారం చిత్తూర్ డి ఆర్ డి ఏ సమావేశ మందిరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతి వృత్తుల వారికి జీవనోపాదులు కల్పించాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని చేపట్టిందన్నారు. ప్రధానంగా చేతి వృత్తిదారుల దారుల నైపుణ్యాన్ని వెలికి తీసి వారికి ఆదాయ మార్గాలు కల్పించాలన్న సదుద్దేశంతో ఈ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ఈ పథకాన్ని చేతి వృత్తిదారులు సద్వినియోగం చేసుకుంటే జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఇందుకోసం ప్రభుత్వం పలు మార్గదర్శకాలను జారీ చేసిందన్నారు. ఈ పథకం ద్వారా చేతివృత్తుల వారికి తాము ఎంచుకున్న కళా రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించి , దానికి అనుగుణంగా పనిముట్ల కిట్లను ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం ఆసక్తి ఉన్న లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ముందుగా ఈ పథకం ద్వారా ఎంపికైన ప్రతి లబ్ధిదారునికి లక్ష రూపాయలు రుణం ఇవ్వడం జరుగుతు ందని, తదుపరి తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే రెండో దఫా రెండు లక్షల వరకు రుణం మంజూరు చేయడం జరుగుతు ందన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరీష్ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా లబ్ధిదారులు ఎంపిక రుణాల మంజూరు, మార్కెటింగ్ సదుపాయాలు తదితర అంశాల గురించి వివరించారు. ఈ సమావేశంలో మెప్మా పీడీ రవీందర్, డిఐసి వెంకటరెడ్డి , ఎమ్మెస్ ఏమి ఎడి, డిపిఎంలు రవి, సరిత, జిల్లా నైపుణ అభివృద్ధి సంస్థ అధికారి గుణశేఖర్, ఏపీఎంలు మధుసూదన్, సుబ్బారెడ్డి, వెంకటరమణ, సురేష్ రవికుమార్ తదితర డిఆర్డిఏ అధికారులు పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.

నేడు గురు సన్మానం

విశాలాంధ్ర – తిరుపతి : ప్రముఖ సంగీత విద్వాంసులు డాక్టర్ కొమాండూరి శేషాద్రి 75వ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఈ నెల 31వ తేదీ శుక్రవారం యశోద నగర్ వేమన విజ్ఞాన కేంద్రంలో పంచసప్తతి మహోత్సవ గురు సన్మానం ఏర్పాటు చేసినట్లు స్వర భారతి సాంస్కృతిక సంస్థ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ఉదయం ఎనిమిదిన్నర నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రముఖ సంగీత విద్వాంసులచే సంగీత కచేరీలు, ఉపన్యాసాలు, అతిథి సత్కారం గురుపూజ, సన్మానం ఉంటుందని పేర్కొన్నారు. ఎందరో మహానుభావులు సామూహిక గానం, ప్రసాద వితరణతో కార్యక్రమం పూర్తవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జాతీయస్థాయిలో పేరు గడించిన కొమాండూరి శేషాద్రి శిష్యులతో పాటు ప్రఖ్యాత విద్వాంసులు, నగర ప్రముఖులు, సంగీత ప్రియులు, వర్ధమాన కళాకారులు పాల్గొంటారని వివరించారు.

ఆర్థిక అక్షరాస్యతపై ఉల్లాస్ కార్యక్రమంలో బోధన

విశాలాంధ్ర - సత్యవేడు: సత్యవేడు మండలంలో ఉల్లాస్ కార్యక్రమం ప్రారంభమయ్యాయి.జనవరి 27వ తేదీ నుంచి ఉల్లాస్ కార్యక్రమం కొనసాగుతోంది.వయోజన విద్యా కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శ్రీకారం చుట్టాయి.ఇందులో భాగంగానే మండలంలో 43 కేంద్రాల్లో ఉల్లాస్ కార్యక్రమం జరుగుతోంది.ఈ నేపథ్యంలో సత్యవేడు పట్టణం ఎస్టీ కాలనీ గౌరమ్మ గుడి వద్ద ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు ఉల్లాస్ కార్యక్రమం కొనసాగుతోంది.ఈ కేంద్రంలో పదిమంది అభ్యాసకులకు సంబంధిత వాలంటీర్ టీచర్ సుగుణ విద్యా బోధన చేస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ వాచకాలను అనుసరించి అభ్యాసకులకు బోధన జరుగుతుంది.ప్రధానంగా ఆర్థిక అక్షరాస్యత,డిజిటల్ అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యత తదితర అంశాలపై అభ్యాసకులకు సులువైన రీతిలో వాలంటీర్ టీచర్ సుగుణ బోధన చేస్తున్నారు.పైగా మార్చి నెలాఖరు వరకు తొలి విడత ఉల్లాస్ కార్యక్రమం కొనసాగుతుందని స్థానిక వెలుగు ఏపీఎం డాక్టర్ డాంగే యాదవ్ పేర్కొన్నారు.నూటికి నూరు శాతం లక్ష్యాన్ని సాధించడం జరుగుతుందన్నారు.

రైతు సంఘాలను ఏర్పాటు చేసి ప్రయోజనాలు పొందండి

- జిల్లా ఉద్యాన అధికారి బి. దశరథరామిరెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: రైతులు సంఘాలను ఏర్పాటు చేసుకొని అనేక ప్రయోజనాలు పొందాలని జిల్లా ఉద్యాన అధికారి బి. దశరథరామిరెడ్డి తెలిపారు. శ్రీ లక్ష్మీ కృష్ణ ఉద్యాన ఉత్పత్తి దారుల సహకార రైతు సంఘం కలెక్షన్ సెంటర్, అనంతగుర్రప్పగారి పల్లి, ఐతేపల్లి పంచాయతీ, చంద్రగిరి మండలములో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా ఉద్యాన అధికారి బి.దశరథరామి రెడ్డి మాట్లాడుతూ రైతు సంఘాల ఏర్పాటు ద్వారా చాలా ఉపయోగాలున్నాయని, సంఘాల ద్వారా కలెక్షన్ సెంటర్లను,కోల్డ్ స్టోరేజ్, ప్రాసెసింగ్ యూనిట్లను నిర్మించి రైతులు మధ్య దళారుల ప్రమేయం లేకుండా మామిడి పంటను, మామిడి ఉత్పత్తులను నేరుగా అమ్ముకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం సంఘాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు ఒక సమూహంగా ఏర్పడినప్పుడు మాత్రమే ఉద్యాన, వ్యవసాయ మరియు పాడి రంగాలలో అభివృద్ధిని సాధించవచ్చని రైతులకు తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం, కరకంబాడి శాస్త్రవేత్త వి.ఎస్.. సుధాకర్ మామిడిలో డిసెంబర్ మరియు జనవరి మాసాలలో కురిసిన వర్షాలు, నేలలో నిల్వ ఉన్న తేమ, రాత్రి మరియు పగటి ఉష్ణోగ్రతలలో మార్పు, సరైన మోతాదులలోఎరువులు అందించక పోవడం, యాజమాన్య పద్ధతులను పాటించక పోవడం వలన పూత ఆలస్యం అవుతోందని, గత రెండు రోజులుగా పగటి ఉష్ణోగ్రతలు పెరగడం, రాత్రి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం వలన ఫిబ్రవరి 10 లోపు మొగ్గ పూతగా మారే అవకాశం ఎక్కువగా ఉంటుందని, రైతులు విచక్షణా రహితంగా కాకుండా అధికారుల, శాస్త్రవేత్తల సలహాలు పాటించి మందులను పిచికారి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారిణి ఎస్. శైలజ, గ్రామ ఉద్యాన సహాయకూరాలు జ్యోతి, రైతు సంఘం అధ్యక్షుడు ఎం. మోహన కృష్ణ, రైతులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కమిషనర్ జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలి : యూనియన్ గౌరవాధ్యక్షులు ఎస్ నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ కమిటీ సమావేశం ఎస్‌టియు కార్యాలయంలో దొర స్వామి అధ్యక్షతన జరిగింది సమావేశ ప్రాధా న్యతను ప్రధాన కార్య దర్శి యు.జె.విజ య్‌కు మార్ కమిటీకి వివరించారు. సమావేశంలో చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ చిత్తూరు నగరంలోని ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని క్షీణింప చేసుకుంటూ చిత్తూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్క రించడంలో అధికారులకు నిర్లక్ష్యంగా తగదన్నారు .చిత్తూరు నగరం పరిశుభ్రంగా ఉంచాలన్న కార్మికులకు క్రమం తప్పకుండా పనిముట్లు సరఫరా చేయాలన్నారు. చిత్తూరు నగరం 50 డివిజన్లుగా విస్తరించినందున ఉన్నటువంటి కార్మికులు చాలడం లేదని కార్మికుల కు పని భారం మోయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు .పారిశుద్ధ్య కార్మికులు రిటైర్డ్ అవుతున్న, చనిపోతున్న ఆ స్థానాన్ని భర్తీ చేయకపోవడం శోచనీయం అన్నారు. వార్డు సచివాలయంలో ఉన్నత విద్యలు చదువుకొని వార్డు సచివాలయంలో పనిచేస్తున్న శానిటేషన్ పై అనుభవం లేకపోయినా శానిట ఇన్స్పెక్టర్‌గా నియమించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పారిశుద్ధ విభాగంలో పని చేస్తూ అనుభవం ఉన్న అర్హత ఉన్న మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు ప్రమోషన్ కల్పించాలని, అర్హత గల కార్మికులకు మేస్త్రి గా మోషన్ కనిపించాలని కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు యూనిఫారం, చెప్పులు, నూనె, సబ్బులు,పనిముట్లు ఇవ్వాలని డిమాం డ్ చేశారు .చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పర్మనెంట్, ఔట్సోర్సింగ్ పారిశుధ్యం కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ ,హెల్త్ ఆఫీసర్ లు జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో యూని యన్ గౌరవ సలహాదారులు వి సీ గోపీ నాథ్ యూనియన్ నాయకు లు విజయ్ కుమార్ దొరస్వామి గంగ య్య, చంద్ర,బాలమురుగన్, రాజా,వెంకటేష్‌రాజ్యలక్ష్మి,వరలక్ష్మి,సులోచన,విజయ,రాణి పాల్గొన్నారు.

చోరీ సొత్తు స్వాధీనం - ఇద్దరు అరెస్ట్

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూర్ నగరంలో ని దొడ్డిపల్లి కి చెందిన సెల్వరాజ్ ఇంటిలో జరిగిన చోరీ కేసును చేదించి , ఇద్దరినీ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు చిత్తూర్ డిఎస్పి సాయినాథ్ తెలిపారు. ఇటీవల దొడ్డిపల్లి కి చెందిన సెల్వరాజ్ ఇంటికి తాళం వేసి వెళ్లగా ఇదే అదునుగా భావించి ఏలూరు చందన మొహిద్దిన్‌అలీ, రైల్వే కోడూరు చెందిన మణికంఠలు ఇంటి తాళాలు పగలగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న బంగారు వెండి ఆభరణాలు తోపాటు సుమారు నాలుగు లక్షల నగదును దోచుకెళ్ళారని తెలిపారు. దీనిపై సెల్వరాజ్రా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు చెప్పడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా గురువారం స్పష్టమైన సమాచారం రావడంతో వేలూరు కాట్పాడి సమీపంలో దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి చోరీకి గురైన బంగారు వెండి ఆభరణాలు తో పాటు నగదు మోటర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్య అందించాలి

- తాసిల్దార్ సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ :- ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం మెరుగైన విద్య అందిం చాలని తహసిల్దార్ సుబ్రహ్మణ్యం కోరారు మండలంలోని నెలవా యి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా ఆయన రికార్డులను, హాజ రు పట్టికను పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యతతో మెను ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. వంటల్లో నాణ్య త, శుభ్రత పాటించాలని సూచించారు. తాజా కూరగాయలు, అకుకూ రలతో భోజనం వండాలని, మెనూ బోర్డులను అందరికీ కనిపి ంచేలా ఏర్పాటు చేయాలన్నారు. రోజు వారీగా విద్యార్థులకు అందిస్తున్న మెనూపై ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. వారి వెంట మొదటి ఎంఈఓ కె రవీంద్ర నాథ్, రెండవ ఎంఈఓ ఆవల ముని సుబ్రహ్మణ్యం, ప్రధానో పాధ్యాయుడు రవీంద్ర నాథ్‌రెడ్డి,తెలుగుఉపాధ్యాయుడు పురుషోత్తం పాల్గొన్నారు.

ఎర్రచందనం కేసులో

ఇద్దరు ముద్దాయిలకు ఐదేళ్ల జైలు శిక్ష

- రూ. 6లక్షలు చొప్పున జరిమానా

కేసు నిరూపణలో పగడ్బందీగా సాక్ష్యాధారాలను చూపించిన టాస్క్ ఫోర్స్

విశాలాంధ్ర -తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, ఒకొక్కరికి రూ. 6లక్షల జరిమానా విధించింది. ఎర్రచం దనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు హెడ్ శ్రీ ఎల్ సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణ అమలులో భాగంగా ఆర్ఎస్ఏ ఎస్టీఎఫ్ ఎస్పీ శ్రీ పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో కోర్టులో విచారణ దశలో ఉన్న కేసులకు పగబ్బందీగా సాక్ష్యాధారాలు నిరూపించి ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకున్నారు. ఆర్ఎస్ఏఎస్టీఎఫ్ పీఎస్ క్రైం నెంబరు 09/2017 మేరకు నాగపట్ల బీటు పరిధిలోని ఎస్వీఎన్పీ చామల సెక్షన్ రేంజిలో పట్టుబడ్డ తమిళనాడుకు చెందిన కే. మణి, పీ. దొరస్వామి అనే ముద్దాయిలకు ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు తిరుపతి న్యాయమూర్తి శ్రీ నరసింహ మూర్తి గారు ఒకొక్కరికి ఐదేళ్ల జైలు శిక్షతో పాటు, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ తీర్పు నిచ్చారు. తదుపరి కోర్టు ఆదేశాల మేరకు వీరిని నెల్లూరు సెంట్రల్ జైలుకు అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడేలా కృషి చేసిన సిబ్బందిని ఎస్పీ గారు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ లోని శేషాచలం రిజర్వు ఫారెస్టులో అతి విలువైన సహజ సంపద ఎర్రచందనం చెట్లను నరికి రవాణా చేసే నేరస్తులకు ఇది ఒక హెచ్చరిక అని ఎస్పీ శ్రీనివాస్ పేర్కొన్నారు. దీంతో ఎర్రచందనం కోసం శేషాచలం అడవుల్లోకి చొరబడరాదని హెచ్చరించారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి

విశాలాంధ్ర - తిరుపతి : మహాత్మా గాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎపిఎస్పిడిసిఎల్ డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఎసి) వై. లక్ష్మీ నరసయ్య పేర్కొన్నారు. ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కే. సంతోష రావు ఆదేశాల మేరకు సంస్థ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో గురువారం ఉదయం మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు మహాత్మా గాంధీ అహింసా మార్గంలోనే అనేక ఉద్యమాలను చేపట్టారని తెలిపారు. ఉద్యమాల్లో గాంధీజీ అవలంభించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. నేటి సమాజంలో యువత గాంధేయ మార్గాన్ని అనుసరిస్తూ సమాజాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణా దేవి, డి.ఎస్. వరకుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ జనార్దన్ నాయుడు, జనరల్ మేనేజర్లు వై. వెంకటరాజు, సి. ప్రసాద్, ఎం. కృష్ణారెడ్డి, ఎన్. శోభా వాలెంటీనా, ఎం. శ్రీకాంత్, డి. సురేంద్ర రావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

భూమనను కలసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

- జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షునిగా అవకాశం ఇవ్వడంపై కృతజ్ఞతలు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డిని వైసీపీ జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా నియమితులైన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. ముందుగా భూమనకు శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి మాట్లాడుతూ భూమన కరుణాకర్ రెడ్డి నాయకత్వంలో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా పనిచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికై నిరంతర పోరాటం చేస్తానని, తనపై ఎంతో నమ్మకంతో జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులుగా అవకాశం కల్పించిన పెద్దలు అందరికీ కృతజ్ఞతగా వుంటానన్నారు. అనంతరం తన వెంట వచ్చిన పార్టీ నేతలను భూమనకు పరిచయం చేశారు. అనంతరం జిల్లా రైతు విభాగం అధ్యక్షులు గా నియమితులైన మల్లం చంద్రమౌళిరెడ్డి, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు చిన్ని యాదవ్ లతో పార్టీ బలోపేతానికి చేపట్ట వలసిన కార్యక్రమాలపై భూమన చర్చించారు. అనంతరం భూమన అభినయ్ రెడ్డిని కూడా కలసి పుష్ప గుచ్ఛం అందించి శాలువాలతో సత్కరించారు. భూమనను కలసిన వారిలో తిరుపతి రూరల్ మండల వైస్ ఎంపీపీ మాదవరెడ్డి, మునీశ్వర రెడ్డి, ఓబుల్ రెడ్డి, హరిక్రిష్ణారెడ్డి, చిలమంద హరిక్రిష్ణ, కుప్పిరెడ్డి భాస్కర్ రెడ్డి, సాయి రాయల్, శశిధర్ రెడ్డి, ప్రసాద్, నవీన్ రెడ్డి, హరి ప్రసాద్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఓంప్రకాష్, ముబారక్ లు వున్నారు.

ఎన్‌సిసి విద్యార్థులకు అభినందన

విశాలాంధ్ర- పుత్తూరు : ఎన్‌సిసి వల్ల విద్యార్థులకు క్రమశిక్షణ, దేశభక్తి,నాయకత్వ లక్షణాలు అలవడతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. ఇటీవల విజయవాడలోని ఇందిరాగాంధీ మైదానంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నిర్వహించిన రిపబ్లిక్ దినోత్సవ వేడుకల కవాతులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల పుత్తూరు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు కళాశాలలో బీకాం రెండవ సంవత్సరం చదువుతున్న జె. శేషాద్రి, ఎం.సముగ, బిబిఏ రెండవ సంవత్సరం చదువుతున్న పూజారి లావణ్య ప్రతిష్టాత్మకంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన రిపబ్లిక్ డే పెరేడ్ లో పాల్గొన్నారు వీరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి చంద్రమౌళి మరియు అధ్యాపకులు అభినంది ంచారు. ఈ సందర్భ ంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రమౌళి మాట్లాడుతూ మన కళాశాల ఎన్సిసి విద్యా ర్థులు రాష్ట్రస్థాయి రిపబ్లిక్ దినోత్సవ వేడుకలు హాజరు కావడం మనకు గర్వకారణమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కోటేశ్వరయ్య, వి వీరయ్య, ఎన్. సి .సి అధికారి కెప్టెన్ డాక్టర్ ఎం శ్రీనివాసులు: అధ్యాపకులు డాక్టర్ వి.సుజన, డాక్టర్ ఏ. దేవకి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని మృతదేహం లభ్యం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని పంబలేరు వాగులో విద్యార్థిని మృత దేహం లభ్యమైన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు గుర్తించి రూరల్ పోలీసు లకు సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు.గూడూరు రూరల్ పోలీసు ల కథనం మేరకు సుళ్ళూరు పేట రాఘవయ్య పేట కి చెందిన శ్యామూల్ జయ కుమార్ ,రమాదేవి దంప తుల కుమార్తె లేహా ని స్సి ఆదిశంకర కలశాల లో ఇంజనీరింగ్ రెండోవ సంవత్సరం చదువుకుంటుదన్నారు.ఈనెల 20 వ తేదిన కళాశాలకి వచ్చి తిరిగి ఇంటికి రాకపోవ డంతో సూళ్ళూరు పేట లో తన తల్లి దండ్రులు పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందన్నారు.దీనితో ఈనెల 21 న సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.ఇటీవల సమీప బంధువుతో నిశ్చితార్థం జరిగింది .శుక్రవారం పెళ్లి నిశ్చయ మైందన్నారు. దీనితో పంబలేరు వాగులో మృత దేహం లభ్యం కావడంతో విషాద ఛాయలు అలు ముకున్నాయి.పోలీసు లు మృతికి గల కారణా లను విచారిస్తున్నారు. అనంతరం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రిజిస్ట్రార్ మొండి వైఖరి విడనాడి హాస్టల్ ఎన్ఎంఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలి

వర్కర్లపై రిజిస్ట్రార్ దురుసుతనం తగ్గించాలి : సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్

విశాలాంధ్ర -తిరుపతి : ఎస్వీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ మొండి వైఖరి విడనాడి హాస్టల్ ఎన్ ఎం ఆర్ లను టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈరోజు ఉదయం 10 గంటలకు ఎస్.వి.యూనివర్సిటీ ఎడి బిల్డింగ్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున హాస్టల్ ఎన్ ఎం ఆర్ లు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ ఎస్.వి.యూని వర్సిటీలో పనిచేసే 600 మంది ఎన్ఎంఆర్ లను సమానంగా చూడాలని వారందరూ చాలీచాలని జీతాలతో పనిచేస్తున్నారని అన్నారు. ఎస్వీ యూనివర్సిటీ అధికారులు యూనివర్సిటీ ఎన్ఎంఆర్ లను, హాస్టల్ ఎన్ ఎం ఆర్ లను వేరువేరుగా చూస్తూ వారిని విడదీయాలని పద్ధతిలో నామ మాత్రమే టైం స్కేల్ ఉద్యోగులుగా తీసుకుంటామని చెప్పడం వర్కర్ల జీవితాల నాశనం చేయడమేనని దుయ్యబట్టారు. హాస్టల్ ఎన్ ఎం ఆర్ లు 100 రూపాయల జీతం నుండి 30 సంవత్సరాల పైగా పనిచేస్తున్నారని వారి వైశరీత్యా అర్థాం తరంగా బయటకు నెట్టి వేయబడుతుంది దీనివలన వర్కర్ల జీవితాలు నాశనం అయిపోతున్నాయని వాపోయారు. జాయిన్ అయిన డేటు నుండి తీసుకొని టైం స్కేల్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం రిజిస్ట్రార్ నిరసన కార్యక్రమం వద్దకు వచ్చి అధికార దురహంకారంతో ఎన్ ఎం ఆర్ల పట్ల దురుసుగా ప్రవర్తించారని సమస్యలను కూడా విన లేని పరిస్థితిలో రిజిస్ట్రార్ వివరిస్తున్నారని వర్కర్ల పట్ల మొండి వైఖరి విడనాడి వారి సమస్యలు తక్షణమే పరిష్కారం చేయాలని కోరారు. లేనియెడల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు కేవై రాజా, ఎన్ డి రవి యూనివర్సిటీ హాస్టల్ ఎన్ ఎంఆర్ల నాయకులు రాజశేఖర్, సుధాకర్, లోకేష్ పాల్గొన్నారు.

వాహనదారులు త్రైమాసిక పన్నులను 31 లోపు చెల్లించండి

– జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : వాహన దారులు విధిగా చెల్లించాల్సిన త్రైమాసిక పన్నును (క్వార్టర్లీ టాక్స్) జనవరి 31వ తేదీ లోపల విధిగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళి మోహన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులందరూ వాహన్ పోర్టల్ (వాహన్ పరివాహన్) లో పన్ను చెల్లించవలసి ఉంటుందని, సకాలంలో పన్ను చెల్లించని ఎడల వాహనం తనిఖీలో పట్టుబడిన పక్షంలో ఫిబ్రవరి నెలలో అంటే మొదటి నెలలో 100% పెనాల్టీ విధించబడుతుందని, అలాగే మార్చి నెలలో పట్టుబడిన పక్షంలో 200% పెనాల్టీ విధించబడుతుందని, కావున వాహన దారుల ందరూ త్రైమాసిక పన్నులను వెంటనే చెల్లించవలసిందిగా వారు కోరారు. జిల్లాలో దాదాపుగా 14,000 వాహనాలు త్రైమాసిక పన్నులు చెల్లించకుండా ఉన్నాయనీ ముఖ్యంగా ట్రాక్టర్ ట్రైలర్స్ దాదాపుగా 7,000 వరకు ఉన్నాయని గుర్తించామని త్రైమాసిక పన్నులను చెల్లించి రవాణా శాఖకు సహకరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆ ప్రకటనలో కోరారు.

నియోజకవర్గం వైఎస్సార్సీపీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడుగా పి. గోపి రాయల్

విశాలాంధ్ర – పుత్తూరు : నగరి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా పి.గోపిరాయల్.నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన తమా నాయకురాలు,మాజీ మంత్రి, వై ఎస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆర్కె రోజాకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ వున్నానని గోపీ రాయల్ తెలిపారు. తాను వైసీపీ పార్టీలో అనతి కాలంలోనే గుర్తించి నగిరి నియోజవర్గం స్థాయిలో తనకు ఈ పదవిని ఇచ్చి ప్రోత్సహించిన మాజీ మంత్రి.రోజాకి.అండగా.నిలుస్తానితనకు ఇచ్చిన ఈ పదవికి బాధ్యతగా తన శాయ శక్తుల సేవ చేస్తానని స్పష్టం చేశారు.ఈ పదవిని బాధ్యతగా నిర్వహి స్తానని, పార్టీ అభివృద్ధికి నిరంతరం సేవ చేస్తానని, పార్టీని నియోజకవర్గస్థాయిలో తనవంతు రోజాకి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.మరో మారు మాకు పార్టీలో నియోజకవర్గ స్థాయి వైఎస్ఆర్సిపి పార్టీ పబ్లిసిటీ వింగ్ అధ్యక్షుడిగా ప్రకటించినందుకు సహకరించిన నగరి, పుత్తూరు పార్టీ నాయకులకు,. అన్ని విభాగాలకు సంబంధించిన పార్టీ ప్రతినిధులకు పార్టీ ప్రజా ప్రతినిధులు, . కార్యకర్తలకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

పెద్దిరెడ్డి అక్రమణల పై చర్యలు తప్పవు: టిడిపి

విశాలాంధ్ర -చిత్తూరు: మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలపై చర్యలు తప్పవని టిడిపి ఎమ్మెల్యేలు నాని, మురళీమోహన్, జిల్లా టిడిపి అధ్యక్షులు రాజన్ లు తెలిపారు. గురువారం చిత్తూరు లోని జిల్లా పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని అడ్డు గోలుగా నిర్మించుకున్న పెద్దిరెడ్డి అక్రమ అటవీ సామ్రాజ్యం పైన, ఇష్టారాజ్యంగా దోచుకున్న భూములను ప్రభుత్వానికి స్వాధీనం చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత వైసీపీ పాలనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సోదరుడు ద్వారకనాథరెడ్డిలు అడ్డు అదుపు లేకుండా ప్రభుత్వ భూములతో పాటు పేదల భూములను కూడా అధికార అండతో దోచుకున్నారని ఆరోపించారు. మంగళంపేట పరిధిలో అడవి భూములను ఆక్రమించుకొని ఎస్టేట్ నిర్మించుకునీ, దానికి ఏకంగా మార్కెట్ యార్డ్ సంబంధించి నిధులతో రోడ్డు నిర్మించడం వాస్తవమని అధికారులు నిర్ధారించిన పెద్దిరెడ్డి మాత్రం కప్పిపుచ్చే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. గతవైసీపీ పాలనలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన సోదరుడు ద్వారకనాథరెడ్డిలు అక్రమంగా కబ్జా చేసిన భూములను వెంటనే ప్రభుత్వానికి స్వాధీన పరచాలని లేనిపక్షంలో పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ భూకబ్జాలపై త్వరలోనే నిజ నిజాలు నిగ్గు తేలుతాయని, దీనిపై కూడా ప్రభుత్వం సీరియస్ గా ఉన్నట్లు తెలిపారు. ఇకనైనా మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఆయన సోదరుడు ద్వారకనాథ్ రెడ్డిలు తమ తీరు మార్చుకొని కబ్జా భూములను ప్రభుత్వానికి స్వాధీన పరచాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్, జనసేన నేత తులసి ప్రసాద్, టిడిపి నేతలు మోహన్ రాజ్ ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

వన సంరక్షణ సమితి సభ్యులకు షేర్ అమౌంట్ పంపిణీచేయాలి

– వివిఎస్ఎస్ జిల్లా సంఘం డిమాండ్

విశాలాంధ్ర – వెంకటగిరి : వన సంరక్షణ సమితిలో వేయబడిన జామాయిల్ ప్లాంటేషన్లు గత సంవత్సరంలో డి ఈ టి (కటింగ్) చేయడం జరిగింది. వాటి ద్వారా వచ్చిన ఆదాయం నుండి 50% డబ్బులను సభ్యులకు పంపిణీ చేయాల్సి ఉన్నా కానీ ఇంతవరకు అటవీ శాఖ ఉన్నతాధికారులు పంపిణీ చేయటానికి చొరవ చూపడం లేదన్నారు. వెంకటగిరి, నాయుడుపేట, శ్రీకాళహస్తి ,సత్యవేడు, తిరుపతి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో సుమారు 180 వన సంరక్షణ సమితులలో జామాయిల్ ప్లాంటేషన్లో కటింగ్ చేయడం జరిగిందిని అధికారులు మాత్రం ఆడిట్ జరిగిన వెంటనే సభ్యుల షేర్అమౌంట్ పంపిణీ చేస్తామని సంవత్సరం నుండి కాలయాపన చేస్తున్నారన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా డివిజన్ ఆఫీసులో 2011 లో జామాయిల్ కటింగ్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వెంకటగిరి, నాయుడుపేట రేంజ్ పరిధిలో రూ.కోటి రూపాయల వరకు షేర్ అమౌంట్ పెండింగ్ ఉందని ఇంతవరకు పంపిణీ చేయలేదని తిరుపతి ఫారెస్ట్ డివిజన్ పరిధిలో సుమారు 20 కోట్ల వరకు షేర్ అమౌంట్ పంపిణీ చేయవలసి ఉన్నా రాష్ట్ర అడవి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తిరుపతి సర్కిల్ సిఎఫ్ తిరుపతి డిఎఫ్ఓ షేర్ అమౌంట్ సభ్యులకు పంపిణీ చేయుటకు చొరవ చూపాలని తిరుపతి జిల్లా వన సంరక్షణ సమితుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణయ్య అటవీ శాఖ మంత్రివర్యులను అటవీ శాఖ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. 17 ఫిబ్రవరి 2025 లోపల వివిఎస్ ఎస్ సభ్యులకు షేర్ అమౌంట్ పంపిణీ చేయని యెడల 17 ఫిబ్రవరి 2025 ప్రజా సంఘాలను కలుపుకొని డిఎఫ్ఓ ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టాల్సి వస్తుంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కార్పొరేషన్ పథకాలకు దరఖాస్తు చేసుకోండి

– రూరల్ ఎంపీడీఓ రామచంద్ర

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : వివిధ ఫైనాన్స్ కార్పొరేషన్ల పరిధిలో స్వయం ఉపాధి పథకాలకు అర్హులైన వారు ధరఖాస్తు చేసుకోవాలని తిరుపతి రూరల్ మండలం ఎంపీడీఓ కే.రామచంద్ర తెలిపారు.గురువారం రూరల్ ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లా దారు.బీసీ, రెడ్డి,బ్రాహ్మణ, క్షత్రియ,కమ్మ ,వైశ్య,ఈబీసీ,కాపు కార్పొరేషన్ల నుంచి మొత్తం 115స్వయం ఉపాధి యూనిట్లు మండలానికి మంజూరైనట్లు తెలిపారు.రూ.2 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఇందులో 50శాతం ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందన్నారు. ఫిబ్రవరి 7 వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశం…స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ఫిబ్రవరి 7వ తేది వరకు ధరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని ఎంపీడీఓ రామచంద్ర తెలిపారు.8 నుంచి 11వ తేది వరకు ఎంపీడీఓ కార్యాలయంలో వచ్చిన ధరఖాస్తులకు స్క్రూటినీ ఉంటుందని, 12 నుంచి 14వతేది వరకు బ్యాంక్ అధికారులతో కలిసి జాయింట్ ఫీల్డ్ వెరిఫికేషన్ చేస్తామని, 16వ తేదిన అర్హుల ఫైనల్ లిస్ట్ను ప్రకటిస్తామన్నారు. బీసీ,రెడ్డి, బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య,ఈబీసీ కార్పొరేషన్లకు సంబంధించి 21 నుంచి 60 ఏళ్ల వరకు,కాపు కార్పొరేషన్కు సంబంధించి 21 నుంచి 50 ఏళ్ల వయస్సు ఉన్నవారు అర్హులన్నారు.అర్హులైన వారు ఆధార్,వయస్సు, కులధ్రువీ కరణ, ఆదాయం సర్టిఫికెట్లతో సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

'లక్షలాది డప్పులు - వేలాది గొంతులు'ను విజయవంతం చేయండి

విశాలాంధ్ర – వెంకటగిరి : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఈరోజు గూడూరు డివిజన్ ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తలు సమావేశానికి హాజరైన వెంకటగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల మండల అధ్యక్షులు,కార్యకర్తలు హాజరవడం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీ ఎస్, ఎమ్మెస్పి జాతీయ,రాష్ట్ర,జిల్లా నాయకులు హాజరయ్యారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మంగళపూరి సురేష్ మాదిగ మాట్లాడుతూ భారతదేశంలో ఎన్నడు జరిగిన విధంగా లక్షలాది ఫిబ్రవరి 7న ప్రతి ఒక్కరు డప్పులతో హైదరాబాద్ చేరుకుని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ వెంటనే అమలు చేపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసింహులు మాదిగ, వినోద్ మాదిగ, అంకయ్య మాదిగ,రాజ్ కుమార్ మాదిగ, ప్రశాంత్ మాదిగ, రాఘవులు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

సిటిజన్ సర్వేను వేగవంతం చేయండి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిస్సింగ్ సిటిజన్ సర్వేను మండలంలో వేగవంతం చేయాలని ఎంపీడీఓ రామచంద్ర పిలుపునిచ్చారు.రూరల్ ఎంపీడీఓ కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని ఇంజనీరింగ్, వెల్ఫేర్, ఎనర్జీ, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలతో సర్వేపై సమీక్ష నిర్వహించారు.చెర్లోపల్లి, పేరూరు సచివాలయాల పరిధిలో సర్వే శాతం బాగుందని,ధన లక్ష్మీనగర్, తిరుచానూరు పరిధిలో చాలా పూర్గా ఉందన్నారు.మండలంలో 16,150 మందికి ఇప్పటి వరకు కేవలం 6,273 మందిని మాత్రమే సర్వే చేశారని, ఇంకా 9,856 మందిని చేయాల్సి ఉందన్నారు. ఫిబ్రవరి 15వ తేది లోపు వందశాతం సర్వే ను పూర్తి చేయాలని ఆదేశించారు.

ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి

విశాలాంధ్ర – పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మండల అధ్యక్షులు రెడ్డప్ప ఎంపీడీవో బాలాజీ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డెప్ప మాట్లాడుతూ భారత దేశ చరిత్రకారుడు మహాత్మా గాంధీ అని ఆయన కొనియాడారు ఈ కార్యక్ర మంలో మండల స్థాయి అధికారులు పంచాయతీ విస్తరణ అధికారి శారద, ఉపాధి హామీ ఎపిఓ మురుగేషన్, విద్యా శాఖ సిబ్బంది,మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది.

ప్రైవేట్ ఫైనాన్స్ల వేధింపులతో ఆత్మహత్యాయత్నం

విశాలాంధ్ర – దొరవారిసత్రం : ప్రైవేటు ఫైనాన్సులో ఇంటిని తాకట్టు పెట్టి రుణం తీసుకు న్నాడు. సంవత్సరం పాటు సకాలంలో వాయిదాలు కట్టాడు. అయితే ఒక వాయిదా సకాలంలో డబ్బులు లేక కట్టలేకపోవడంతో ప్రైవేట్ ఫైనాన్స్ ఏజెన్సీ వారు ఇంటిపై దాడి చేసి బెదిరింపు లకు పాల్పడడంతో అవమానంతో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన తిరుపతి జిల్లా దొరవరసత్రం మండలం బూదూరు గిరిజన కాలనీ లలో గురువారం చోటుచేసుకుంది. స్థానిక వివరాలు మేరకు బూదూరు గ్రామానికి చెందిన చెంబెట్టి ప్రకాష్ సంవత్సరం క్రితం ఓ ప్రైవేట్ ఫైనాన్సు నందు తన ఇల్లు తాకట్టు పెట్టి నాలుగు లక్షల రూపాయలు రుణం పొందాడు. ఈ రుణం ప్రతినెల ఎనిమిది వేల రూపాయల చొప్పున వాయిదాలు కట్టుకుంటూ వస్తున్నాడు. అయితే జనవరి నెలలో వాయిదా కట్టలేక పోవడంతో ప్రైవేట్ ఏజెన్సీ వారు చెంబెటి ప్రకాష్ ఇంటిపై వచ్చి నానా బూతులు తిట్టి రెండు రోజుల్లో రుణం కట్టకపోతే ఇంట్లో నుంచి నిన్ను, నీకుటుంబ సభ్యులను బయటికి లాగేసి తాళం వేస్తామంటూ బెదిరించారు. దీంతో చెంబెటి ప్రకాష్ అవమానంతో వాయిదా కట్టలేక పురుగుల మందును తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. దీంతో చుట్టుపక్కల వారు చంబేటి ప్రకాష్ ను చికిత్స నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హస్పటల్ కు తరలించారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ప్రకాష్కు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. అయితే ఈ విషయంపై పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదు.

కుష్ఠు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దాం

- రాయలపేట వైద్యాధికారి నందిని

విశాలాంధ్ర - పెద్దపంజాణి : కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని నిర్మిద్దామని వ్యాధి పట్ల ప్రజలు కలిగి ఉండాలని రాయల్ పేట వైద్యాధికారిణి నందిని అన్నారు. గురువారం ప్రపంచ కుష్టు వ్యాధి దినోత్సవం సందర్భంగా చల్లా వారిపల్లిలో 104 సిబ్బంది గ్రామ ప్రజలకు కుష్టు వ్యాధి పట్ల అవగాహనపరిచారు. అనంతరం రాయలపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి పట్ల అవగాహనపరిచి ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్య అధికారిణి మాట్లాడుతూ ఈ వ్యాధికి సంబంధించిన కళంకం గురించి సాధారణ ప్రజలకు అవగాహన కల్పించడం, కుష్టు వ్యాధి ఒక రకమైన బ్యాక్టీరియా వల్ల వస్తుందని, సులభంగా చికిత్స చేయవచ్చని ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజలల్లో అవగాహనను వ్యాప్తి చేయడం, కుష్టు వ్యాధి చుట్టూ ఉన్న అపోహలను తొలగించడం, ముందస్తుగా గుర్తించడం, చికిత్స చేయడం యొక్క ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి, కుష్టు వ్యాధి రహిత ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాయలపేట ప్రభుత్వ వైద్య సిబ్బంది గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పంచాయతీ పరిశుభ్రంగా ఉండాలి

- డిపిఓ సుధాకర్ రావు

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులకు జిల్లా పంచాయతీ అధికారి డి సుధాకర్ రావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో డిపిఓ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి పంచాయతీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. గ్రామ పరిసరాలలో తాగునీటి పైపులు లీకేజీలు లేకుండా చూడాలని, గ్రామాలకు ఇరువైపులా పేడ దిబ్బలు లేకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్యం లోపం ఎక్కడ కనిపించినా పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు ఉంటాయని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ తమ విధివిధానాలలో ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రామాన్ని పరిశుభ్రంగా పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించాలని అలాగే ఫిబ్రవరి చివరి తేదీలోపు ఇంటి పన్నులు, కుళాయి పనులు, లైసెన్స్ ఫీజులు పాత బకాయిలు వసూలు చేయవలసిందిగా ఆదేశించారు. ఇన్చార్జి యుపిఆర్డి నాగరత్నమ్మ, స్థానిక సర్పంచ్ ఎం ధనంజయ వర్మ, డిపిఓ సుధాకర్ ఆవును శాలువకప్పిసన్మానించారు. ఈకార్యక్రమంలోహరికుమార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాలపై దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర - పాకాల : సబ్సిడీ రుణాల కొరకు పాకాల మండలంలోని ఆసక్తి కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఇంచార్జీ ఎంపీడీవో అరుణ తెలిపారు. బిసి కార్పొరేషన్, కాపు కార్పొరేషన్ ద్వారా పాకాల మండలానికి 51 యూనిట్లు ఋణాలు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. రుణాలు మూడు యూనిట్లుగా విభజించడం జరిగిందని స్లాబ్ ం 1 ద్వారా బిసి ఈ బీసీ వారికి 75 వేల రూపాయల సబ్సిడీతో రెండు లక్షల రూపాయలను లభిస్తుందని స్లాబ్ ం 2లో కాపులకు మాత్రమే కాపు కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయల సబ్సిడీ తో రెండున్నర లక్షల రూపాయల రుణం లభిస్తుందని , స్లాబ్ ం 3 ద్వారా బిసి కులాల వారికి మాత్రమే బీసీ కార్పొరేషన్ ద్వారా నాలుగు లక్షల రూపాయల రుణం లభిస్తుందన్నారు. ఈ రుణాలకు రెడ్డి, కమ్మ, క్షత్రియ , బ్రాహ్మణ, వైశ్య కులాలకు చెందిన ఇ.బీసీలు అర్హులని , అలాగే బీసీలను ఏబిసిడి వర్గాలకు చెందినవారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ప్రభుత్వ వెబ్ సైట్ లో కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు , వయసు ధ్రువీకరణ పత్రం ,ఆధార్ కార్డు , బ్యాంకు ఖాతా వంటి సంబంధిత పత్రాలతో ఫిబ్రవరి 7వ తేదీ లోపల దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

పూడుపాముల అక్రమ రవాణా.. నిందితులకు జైలు శిక్ష

విశాలాంధ్ర- సత్యవేడు: పూడుపాముల అక్రమ రవాణా కేసులో ముగ్గురు నిందితులు ఒక్కొక్కరికి ఏడాది జైలు శిక్ష, 2000 రూపాయలు జరిమానా సత్యవేడు జ్యూడిషియల్ కోర్టు ఇంచార్జ్ న్యాయ మూర్తి గోపాలకృష్ణ విధించినట్టు స్థానిక అటవీ రేంజర్ శ్రీనాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం న్యాయమూర్తి తీర్పు ఇచ్చినట్టు ఆయన చెప్పారు. జైలు శిక్ష పడ్డ వారిలో పేరడం యానాది కాలనీ చెందిన మేకల లక్ష్మయ్య, తమిళనాడు ఊతుకోట అంబేద్కర్ కాలనీకి చెందిన రజిని, రాధ ఉన్నారు. కాగా కేసుకు సంబంధించి వివరాలు. 2009 జూలై 22వ తేదీన అటవీ ప్రాంతంలో నాలుగు పూడు పాములు పట్టుకుని అక్రమంగా రవాణా చేస్తుండగా అప్పటి ఎస్సై బివి శ్రీనివాసులు ముగ్గురు నిందితులను పట్టుకున్నారు. పూడు పాములతో సహా వీరిని అటవీ శాఖకు అప్పగించారు. ఈ నేపథ్యంలో అప్పటి ఫారెస్ట్ రేంజ్ జయప్రసాదరావు దీనిపై కేసు నమోదు చేసి అటవీ సెక్షన్ ప్రకారం కోర్టులో దాఖలు చేయడం జరిగింది. కేసుకు సంబంధించి ప్రస్తుతం ఎఫ్బిఓగా పనిచేస్తున్న వేణుగోపాల్ ఇందుకు సంబంధించిన సాక్షులను ప్రవేశ పెట్టడం, ఏపీపీ లత వాదించడంతో నేర నిరూపతమయ్యాయి. ఈ క్రమంలో న్యాయమూర్తి గోపాలకృష్ణ జైలు విధిస్తూ తీర్పు ఇచ్చారు.

చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - రామకుప్పం : చట్టాల పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని మండల తహసిల్దార్ బాబు పేర్కొన్నారు గురువారం మండల పరిధిలోని బందార్లపల్లి పంచాయతీకి చెందిన గడ్డురు గ్రామంలో ఎస్సీ ఎస్టీ పౌర హక్కుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా తహసిల్దార్ బాబు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ లకు అదే విధంగా దళితులకు రాజ్యాంగం కల్పిం చిన హక్కులు మరియు చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమని తెలిపారు ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అ. లాంటి వారిపై కఠిన చర్యలు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదే విధంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినిగం చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో బందార్లపల్లి సర్పంచ్ రాజగోపాల్, ఎంపీడీవో మురళీధర్ రెడ్డి, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు దళిత నాయకులు వివిధ శాఖల అధికారులు

వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలను వినియోగించుకోండి

- నగరి నియోజకవర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర - పుత్తూరు : భారతదేశంలోనే మొట్ట మొదటిసారిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వాట్సప్ లోని చాట్ బోట్ ద్వారా ప్రభుత్వం ద్వారా ప్రస్తుతం 161 సేవలను వినియోగించుకోవచ్చని, అతి త్వరలోనే 350 సేవలను వినియోగించుకోవచ్చని నగరి నియోజక వర్గ శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా తీసుకుని నేడు వాట్సప్ గవర్నన్స్ ను ప్రారంభించారని తెలిపారు. 9552300009 నంబరుకు వాట్సప్ మెసేజ్ పంపడం ద్వారా ఏపీఎస్ఆర్టీసీ బస్ టిక్కెట్లు, రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల దర్శన టిక్కెట్లు, వసతి సౌకర్యాలు, రెవెన్యూ శాఖలోని 1బి, అడంగల్, ఆదాయ, క్యాస్ట్ సర్టిఫికేట్లు, పోలీస్ సేవలు తదితర రకరకాల 161 సేవలు వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించండి

- బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ సూచించారు. శ్రీకాళహస్తి పట్టణం బాబుఅగ్రహారం పురపాలక పాఠశాలలో గురువారం ఆమె మధ్యాహ్న భోజనం తనిఖీ చేశారు. భోజన నాణ్యతపై విద్యార్థులను ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలన్నారు. ఆ తరువాత ఆమె పాఠశాలలో గల మరుగుదొడ్లను పరిశీలించారు. వాటిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అంబటి బాలయ్య, టీడీపీ నేతలు మల్లీశ్వరమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, మాజీ టౌన్ బ్యాంకు డైరెక్టర్ బాలు, ఢిల్లీ బాబు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

ఆర్థిక చేయూత

విశాలాంధ్ర - గూడూరు : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కి ఎస్వీఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం ఆర్థిక సాయం చేశారు. గూడూరు నియోజకవర్గం చెన్నూరు గ్రామంలోని దేవాంగ సోదరుడు కటికాల వెంకటరమణయ్య మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత రెండు సంవత్సరముల నుండి అనారోగ్యంతోబాధ పడుతున్నాడని, ఆర్థికంగాచాలా ఇబ్బంది పడుతున్నారని, జీవనోపాధి కూడా లేదని, చెన్నూరు గ్రామ దేవాంగ సంఘ కార్యకర్తలు, ఎస్వీఎస్ఆర్ నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం కార్యవర్గం దృష్టికి తీసుకువచ్చారు., జిల్లా దేవాంగ సంఘం ద్వారా విరాళములు సేకరించి మొత్తం 33,020 రూపాయల నగదును చెక్కు ద్వారా చెన్నూరు దేవాంగ సంఘం వారికి అందజేయగా బాధితుడైన కటికాల వెంకటరమణయ్య కి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాగ బత్తిన శ్రీనివాసులు, కటికాల హరికృష్ణ, మధిర సునీలు, మన్నే రమణయ్య, కటికాల రాఘవేంద్ర, కటికాల శేషు, మధిర బాలయ్య, మన్నే కిరణ, ఆకాశం బాల గురవయ్య, బుర్ర చంద్రమోహన్, పముజుల మోహన్, కర్ణ భాస్కర్, పృథ్వి రాఘవ, పృథ్వి సుబ్బయ్య, కటికాల చలమయ్య, కొండ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని కుమారి, పూర్ణిమాలకు రూ. 9.02 లక్షల ప్యాకేజీ ఎంపిక

విశాలాంధ్ర - పలమనేరు : ఏపీ రాష్ట్ర ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు ప్రతిష్టాత్మకంగా టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్స్ కంపెనీ కొరకు ప్లేస్ మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాలిటెక్నిక్ ల నుండి సుమారు 800 పై చిలుకు విద్యార్థులు వ్రాత పరీక్షలో పాల్గొనగా 17 పాలిటెక్నిక్ ల నుండి 98 మంది ఇంటర్ వ్యూకి ఎంపిక కావడం జరిగినది. అందులో 7 పాలిటెక్నిక్ లకు సంబంధించిన 15 మంది విద్యార్థులు కంపెనీకి ఎంపిక అయ్యారు. ఈ 15 మందిలో పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ నందు డిప్లొమా ఇన్ ఎలెక్ట్రికల్ అండ్ ఎలెక్ట్రానిక్స్ చివరి సంవత్సరం విద్యార్థిని కుమారి ఎం. పూర్ణిమ, ఏడాదికి 9.02 లక్ష ల ప్యాకేజీతో ఎంపిక అయ్యారు. దీనికి సంబంధించి పాలిటెక్నిక్ కళాశాలలో 30.01.2025 గురువారం ఒక అభినందన సభ నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం ప్రిన్సిపల్ డా. బెహర శ్రీనివాస్, మాట్లాడుతూ.... మన సంస్థకు చిందిన విద్యార్థిని డిప్లమో స్థాయి లోనే ఇంత పెద్ద ప్యాకేజీతో అంతర్జాతీయ కంపెనీకి ఎంపిక కావడం చాలా గర్వకారణం అని, మిగిలిన విద్యార్థులు కూడా దీనిని ఒక ఆదర్శంగా తీసుకుని మంచి ప్లేస్ మెంట్స్ సాధించాలని తెలిపారు. ప్లేస్మెంట్ అధికారి డా.జయపాల్ ను సంబంధిత అధ్యాపక బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డా. మహమూద్, ప్రసన్న,డా. శ్రీవిద్య, డా.స్రవంతి,డా.జయపాల్, తో పాటు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర - పుత్తూరు: పుత్తూరు -చెన్నై రహదారిలోని నారాయణవనం మండలంలోని సముదాయం జంక్షన్ వద్ద చెన్నై నుంచి పుత్తూరు వైపు వెళ్తున్న గుర్తు తెలియని వాహనం రేణిగుంట నుండి ఊతుకోటకు వెళుతున్న భార్యాభర్తలు ఎన్.శాలిని (27) , వి.మోహన్ బాబు (32) వెంకటేశులు వినాయక నగర్ ఇద్దరూ కలిసి తన సొంత పనిమీద వెళుతున్న సమయంలో గుర్తు తెలియని వాహనం తమ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడి వారిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం నారాయణ వనం ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో

ఐదు మేకల మృతి

- చిరుత పులి దాడిలోనే మేకలు మృతి చెందినట్లు గ్రామస్తులు భయాందోళన?

- సంఘటనా స్థలంలో అటవీశాఖ అధికారులు పరిశీలన



విశాలాంధ్ర - గుడిపాల : గుడిపాల మండలంలోని పాప సముద్రం పంచాయతీ అడవిచేను గ్రామంలో సమీప అటవీ ప్రాంతమైన నేరేడు గుండు పరిసరాలలో అనుమానాస్పద రీతిలో దాడికి గురై ఐదు మేకలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది సమాచారం మేరకు గ్రామానికి చెందిన రైతు రామకృష్ణ మేకలు మేపుకుంటూ జీవనం గడుపుతున్నారు యధా ప్రకారం రోజు మేకలను అడవికి మేత కోసం తోలగా బుధవారం సాయంత్రం మేకల గుంపులోని ఐదు మేకలు తిరిగి ఇంటికి రాకుండా అడవిలో నిలిచిపోయింది రాత్రి పూట కావడంతో మరుసటి రోజు బుధవారం మేకల కోసం అడవిలో గాలించగా నేరేడు గుండు అడవి ప్రాంతం నందు ఐదు మేకలు దాడికి గురై మిగతాజీవులుగా పడి ఉండటంతో భయభ్రాంతులకు గురైన రైతు రామకృష్ణ గ్రామ ప్రజలకు సమాచార అందించడంతో చిరుత పులి దాడిలోనే మేకల మృతి చెందినట్లు గ్రామ ప్రజలు భయభ్రాంతులకు గురి అయి అటవీ శాఖ అధికా రులకు సమాచారం అందించారు ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న డిఆర్ఓ ఆనంద్ రెడ్డి బీట్ ఆఫీసర్ ఢిల్లీ రాని ఇతర సిబ్బంది మేకలు చనిపోయిన ప్రదేశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు అనంతరం డిఆర్ఓ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ చిరుత పులి దాడి చేసినట్లు ఎలాంటి ఆడవాళ్లు లేదని మరి ఏదైనా రేస్ కుక్కలు ఇతర అటవీ జంతువుల దాడిలో మృతి చెందే అవకాశం ఉన్నట్లు వివరించారు గ్రామ ప్రజలు ఎలాంటి భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అలాంటి క్రూర జంతువులు ఉన్నప్పటికీ వాటిని జనావాసలోకి రాకుండా మళ్లించేలా చర్యలు చేపడతామని తెలిపారు ఏదేమైనప్పటికీ ప్రజలు అవగాహనతో అప్రమత్తంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో బీట్ ఆఫీసర్ ఢిల్లీ రాని ఏ బి ఓ అరుణ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు భద్రత చర్యల్లో పౌరుల ప్రమేయాన్ని పెంచే లక్ష్యం

- రోడ్డు భద్రత వారోత్సవాల్లో శ్రీసిటీ సిఐ బివి శ్రీనివాసులు

విశాలాంధ్ర-సత్యవేడు: రోడ్డు భద్రత చర్యల్లో అట్టడుగు స్థాయి పౌరుల ప్రమేయాన్ని పెంచే లక్ష్యంతోనే రోడ్డు భద్రత వారోత్సవాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని సత్యవేడు శ్రీసిటీ సీఐ బివి శ్రీనివాసులు చెప్పారు.జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం శ్రీసిటీలో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించారు.ఈ నేపథ్యంలో బ్లూస్టార్ కంపెనీలో శ్రీసిటీ డి.ఎస్.పి పైడేశ్వరరావు అధ్యక్షతన రోడ్డు భద్రత,తీసుకోవాల్సిన చర్యలపై కార్మికులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించాలన్న ఉద్దేశంతో ప్రతి ఏడాది రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహిస్తున్నామ న్నారు.అయితే రోడ్డు ట్రాఫిక్ ప్రమాదాలు ఇటీవల భయంకరమైన స్థాయిలో ఉన్నట్టు ఆయన చెప్పారు.అసంఖ్యాక రహదారి భద్రతా ప్రచారాలు,అవగాహన డ్రైవ్‌లు ఉన్నప్పటికీ రోడ్డు ప్రమాదాలు ఆగడం లేదన్నారు.దీన్ని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు భద్రత మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి,ప్రాణనష్టాలను తగ్గించడానికి ఉమ్మడి ప్రయత్నానికి పిలుపునిచ్చిందన్నారు.అయితే వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు.ముఖ్యంగా రోడ్డు మలుపుల వద్ద ముందు పోతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయడం ప్రమాదకరమ న్నారు.ఎస్సై హరిప్రసాద్ మాట్లాడుతూ సురక్షితమైన రోడ్లు,సిగ్నల్స్ వ్యవస్థ కోసం అందరూ కృషి చేయాలి అన్నారు.అలాగే మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం రోడ్డు ప్రమాదాలకు దారితీస్తుందని ఆయన వివరించారు.తదనంతరం పోలీసుల ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాలుపై బ్లూస్టార్ కార్మికులు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్‌కు రూ.10 లక్షలు విరాళం

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుపతికి చెందిన బ్లిస్ హెూటల్స్ గ్రూప్ ఛైర్మన్ ఎం. సూర్యనారాయణ రెడ్డి దంపతులు టిటిడి ఎస్వీ సర్వ శ్రేయాస్ ట్రస్ట్ కు రూ.10,00,116 విరాళాన్ని గురువారం అందించారు.ఈ మేరకు చెక్‌ను టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుమలలోని అడిషనల్ ఈవో క్యాంపు కార్యాలయంలో అందించారు, ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు భానుప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

ఫిబ్రవరి నెల ఆఖరికి పల్లె పండుగ పూర్తి

- మంజూరైన పనులు నెల ఆఖరికి పూర్తి కావాలి: జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్ : పల్లె పండుగలో కార్యక్రమంలో భాగంగా జిల్లా అభివృద్ధికి కేటాయించిన పనులను పురోగతి ఉండాలని, ఎలాంటి అలసత్వం వహించరాదని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం మధ్యాహ్నం తిరుపతి కల్లెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన అభివృద్ధి పనుల పురోగతి పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము పల్లె పండుగ కార్యక్రమానికి గ్రామ అభివృద్ధికి అధిక ప్రాదాన్యత ఇస్తుందని జిల్లాలో పల్లె పండుగ కార్యక్రమం కింద మంజూరు కాబడిన అబివృద్ధి పనులలో పురోగతి ఉండాలని లక్ష్యం మేరకు ఇంజనీరింగ్ పనులు, సిసి రోడ్ల నిర్మాణం, అనిమల్ షెడ్స్ తదితర పనులను వేగవంతం చేయాలని అన్నారు. పల్లె పండుగ కార్యక్రమం క్రింద మంజూరు కాబడిన పనులు నాణ్యతతో ఉండాలని తెలిపారు. జిల్లా లో 100 కోట్లకు సంబంధించిన పనులు పెండింగ్ లో ఉన్నాయని, పనులలో ఎలాంటి అలసత్వం ఉండరాదని ఫిబ్రవరి నెల ఆఖరికి పూర్తి పనులు కావాలని ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ అధికారి రామ్మోహన్, ఎంపిడిఓలు, ఎపిఓలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ రుణాలకు

దరఖాస్తులు ఆహ్వానం

: కలెక్టర్, ఛైర్మన్ బీసీ కార్పొరేషన్, తిరుపతి డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర- తిరుపతి : జిల్లాకు బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ,కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపు కార్పొరేషన్ల కింద రూ.47.05 కోట్లతో 1979 స్వయం ఉపాధి యూనిట్లు ఈ ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం కేటాయించిందని కలెక్టర్ మరియు ఛైర్మన్ బీసీ కార్పొరేషన్, తిరుపతి డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ వారు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ కులానికి చెందిన వారికి 1174, బ్రాహ్మణ కార్పొ రేషన్లకు 9, ఈబీసీ కార్పొరేషన్ 89, కమ్మ కార్పొరేషన్ కు 69, క్షత్రియ కార్పొరేషన్లకు 8, రెడ్డి కార్పొరేషన్ కు 54, వైశ్య కార్పొరేషన్ కు 12, కాపు కార్పొరేషన్ కు 564 యూనిట్లు ఏపీ బీసీ కార్పొరేషన్ హెడ్ ఆఫీస్ నుండి లక్ష్యంగా కేటాయించారని పేర్కొన్నారు. ఇందుకు జిల్లాలో స్థిర నివాసం కలిగిన బీసీలు ఏబిసిడిఈ కేటగిరీలు, ఈబిసి, కమ్మ, రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ, బలిజ, తెలగ, ఒంటరి సామాజిక వర్గాల వారు ఫిబ్రవరి 7వ తారీకు లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం మంజూరు చేసిన పథకాలకు 21 నుండి 60 సంవత్సరాల లోపు వయసు కలిగి (కాపు కార్పొరేషన్ వారికి మాత్రం వయసు 21-50 సం.ల మధ్యన), కుల ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, వయస్సు ధృకరణ పత్రం, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతాలతో సంబంధిత సచివాలయం డిజిటల్ అసిస్టెంట్ వారి సహకారంతో వెబ్సైట్ http://apobmms.dev.nidhi.apcfss.inనందు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు మండల పరిషత్, మున్సిపాలిటీ కార్యాలయాల్లో సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

అడవి కాదు ఆట స్థలమే..?

- విద్యార్థులకు ఆటస్థలాలు కరువు
- పట్టించుకోని విద్యాశాఖ అధికారులు
- గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం కలేనా

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మానవ వికాసానికి చదువు ఎంత ముఖ్యమో, శారీరక వికాసానికి ఆటలూ కూడా అంతే ముఖ్యం. అందుకే అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్య ప్రణాళికతో పాటు ఆటలను కూడా భాగం చేశారు. ఆటలు ఆడించాలంటే పాఠశాలల్లో పీఈటీలు తప్పనిసరిగా ఉండాలి. వ్యాయామ ఉపాధ్యాయుడు ఉన్నప్పటికీ విద్యార్థులు ఆటలు ఆడుకోవాలంటేసరైన ఆట స్థలం లేక మధనపడుతున్నారు. ఆట స్థలం ఉన్న ఆడవిని తలపించే విధంగా ఉండడంతో క్రీడలకు కరువు అవుతున్నది. మండలంలోని పల్లమాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుమారు 300 పైగా విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. ప్రభుత్వ బడులలో ఆటలకు ఆదరణ కరువైంది. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు తర్ఫీదు ఇవ్వాల్సిన పాఠశాలలో ఆడుకోవడానికి ఆట స్థలం లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని పాఠశాలలో పాఠశాల ఉన్నప్పటికీ అడవిని తలపించే విధంగా ముళ్ళ చెట్లు పెరిగిపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ పాఠశాల ఆట స్థలంలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి పెద్ద చెట్లు గా ఉన్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరివయ్యారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కోసం అడుగులు వేస్తున్న ప్రభుత్వం ఆట స్థలం ఆడవని తలపించే విధంగా ఉండడంతో ప్రమాదం జరిగే విధంగా ఉన్నది కానీ విద్యాశాఖ అధికారులు స్థానిక పాలకులు స్పందించే విధంగా కనిపించడంలేదు 2014 తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామీణ క్రీడాకారులు ప్రోత్సహించుటకు పాఠశాలలో ట్రాక్ ఏర్పాటు చేయుటకు సుమారు ఐదు లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పరిచారు. వేసిన ట్రాక్ కూడా కనిపించకుండా చెట్లు పెరిగిపోవడంతో ఆటలకు ఆట స్థలం కరువైంది. సర్కారు బడిలో విద్యా ప్రమాణాలు మాట ఎలా ఉన్నా విద్యార్థుల సర్వతోముఖా భివృ ద్ధికి దోహదపడాల్సిన ఆటలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. చదువు తోపాటు ఆటలు ఉన్నప్పుడే పిల్లలు మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారు కానీ ఇక్కడ ఉన్న పాఠశాల ప్రాంగణంలో మాత్రం పిచ్చి మొక్కలు పొదల ఉండడంతో ఆటలకు దూరమవుతున్నారు విద్యార్థులు. ఆటలకు సౌకర్యాలు కల్పించాల్సిన పాఠశాల ఆవరణలో ఉన్న స్థలంలో విపరీతమైన పెద్ద పెద్ద చెట్లు పెరిగిపోవడంతో సంబంధిత అధికారులు తొలగించలేకపోవడం వలన ఆటలు ఆడలేక పోవడానికి కారణం ఈ క్రీడామైదానంలో గతంలో అనేకమైనటువంటి జిల్లా జోనల్ క్రీడలు జరిగిన ఖ్యాతి ఉన్నప్పటికీ ఆనాటి క్రీడాకారులు నేడు లేకపోవడం హాస్యాస్పదంగా ఉన్నది. పాఠశాలల్లో ముళ్ళ పొదలు పెరిగి ఉండటం వల్ల విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. పాఠశాలల్లో ముళ్ళ పొదలు పెరిగి ఉండటం వల్ల పాముల బెడద ఎక్కువగా ఉన్నది. శుభ్రత లేకపోవడం, పాఠశాలల్లో పిచ్చి మొక్కలు పెరిగి ఉండటం. పాఠశాలల్లో ముళ్ళ పొదలను తొలగించడానికి ప్రభుత్వం పట్టించుకోక పోవడం ఎందుకు నిదర్శనం. విద్యార్థిని విద్యార్థులు మరుగుదొడ్లకు వెళ్లాలంటే భయానికమైన వాతావరణం ఉన్నది.

మరుగుదొడ్లు చుట్టూ పెద్దపెద్ద చెట్లు ఉండడంతో ఏ సమయానికి ఏమి జరుగుతుందో భయానకం కలుగజేస్తున్నది. పాఠశాలలో ఈ దుస్థితి ఉన్నప్పటికీ గ్రామంలోని సర్పంచ్ నేటి పాలకులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. కొత్త ప్రభుత్వంలో నైనా వ్యాయామ విద్యకు ప్రోత్సాహం లభిస్తుందని పలువురు అభిప్రా యం వ్యక్తం చేస్తున్నారు. చదువంటే పుస్తకాలకే పరిమితం కాదని క్రీడలు కూడా ఓ భాగమేనని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వాలు మాత్రం ఆచరణలో పూర్తిగా నిర్లక్ష్యం చూపుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో వ్యాయామ ఉపాధ్యాయుల క్రీడలు నిర్వహించ కపోవడమే దీనికి నిదర్శనమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. సంబంధిత విద్యాశాఖ అధికారులు స్పందించి ఆట స్థలములో పెరిగిపోయిన చెట్లు తొలగించి విద్యార్థులు ఆడుకొనుటకు సౌకర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగిన కళ్యాణ వెంకన్న

విశాలాంధ్ర - చంద్రగిరి: శ్రవణం పురస్కరించుకొని శ్రీనివాస మంగాపురంలోని శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో లక్ష్మి భూదేవి సమేత స్వామి బంగారు తిరుచ్చిపై ఆలయ మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. వెంకన్న, లక్ష్మీ భూదేవి ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వేంచేయింప చేసి సుగంధ పరిమళ ద్రవ్యాలు, పట్టు పీతాంబర వస్త్రాలు దరింపచేసి బంగారు తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేసి మోడ వీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏ ఈ ఓ యమ్. గోపీనాథ్, సూపరింటెండెంట్ వల్లంశెట్టి రమేష్ బాబు, ఆర్జితం ఇనస్పెక్టర్ అనం బట్టు ధన శేఖర్,అర్చకులు : దీవి మురళి కృష్ణమాచార్య స్వామీ, రవి చంద్రన్ స్వామీ అధ్యాపక, డాక్టర్ ఇల్లందు లక్ష్మి రాజేష్ స్వామీ పరిచారిక , టెంపుల్ సెక్యూరిటీ జి. సుబ్రమణ్యం ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి, నాయుడుపేట, పిచ్చాటూరు, నాగలాపురం, నగరి, డక్కిలి, సదుం, పూతలపట్టు, ఐరాల, తవణంపల్లి, యాదమరి, బైరెడ్డిపల్లె, శాంతిపురం, గుడుపల్లె, చిత్తూరు రూరల్, పాలసముద్రం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134